RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :221 బుధవారం , డిసెంబర్ 3, 2025, పేజీలు -20 వెల :5/-

## పెరూలో విరిగిపడిన కొండచరియలు..

**12 మంది మృతి**



తెలంగాణపత్రికప్రతినిధి :మధ్య పెరూలోని ఒక నది ఒడరేవు వద్ద రెండు పడవలు కొండచరియలు విరిగి పడటంతో సోమవారం ముగ్గురు పిల్లలు సహా కనీసం 12 మంది 2లో

## అడియాల జైలు పరిసరాల్లో 144 సెక్షన్



తెలంగాణపత్రికప్రతినిధి: పాక్‌లోని అడియాల జైలు పరిసర ప్రాంతాల్లో పాక్ ప్రభుత్వం 144 సెక్షన్ విధించింది. ఆదేశ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను విడుదల చేయలంటూ పలు రోజుల నుంచి అడియాల జైలు ఎదుట తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్(పీటీఐ) పార్టీ శ్రేణులు ఆందోళన ఉధృతం చేస్తున్నాయి. -మిగతా2లో

## బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు ఐదేండ్ల జైలుశిక్ష



అవినీతి కేసులో ఢాకా కోర్టు ఉత్తర్వులు

2

## తెలంగాణ ఫిఫా.. మరో రెండు ఫుట్‌బాల్ అకాడమీల ప్రకటన!



తెలంగాణపత్రికప్రతినిధి: భారత ఫుట్‌బాల్ చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం మొదలు కానుంది. దేశంలోనే తొలి మహిళా ఫుట్‌బాల్ అకాడమీపై మరో కీలక అడుగు ముందుకు పడనుంది. దీనికి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదిక కానుంది. ఈ నెల 8, 9న భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న సదస్సులో..తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు సంబంధించిన ప్రధాన భాగస్వామ్యాలను ప్రకటిం చడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడాకారుల అభివృద్ధికి వీలుగా రెండు కొత్త ఫుట్‌బాల్ అకాడమీలను -మిగతా2లో

## గ్లోబల్ సమ్మిట్‌పై సమీక్ష..

**అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు కీలక ఆదేశాలు**



తెలంగాణపత్రికప్రతినిధి: మరికొద్ది రోజుల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా.. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ఈ సమ్మిట్ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా -మిగతా2లో

## హరీష్ రావు చేతిలోకి బీజేపీ..

**సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు!**



తెలంగాణపత్రికప్రతినిధి: తెలంగాణ రాజకీయాల్లో త్వరలో సంచలనం జరగబోతుందని టీపీసీసీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ ఛైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు చేతిలోకి తెలంగాణ బీజేపీ రిమోట్ కంట్రోల్ వెళ్లిపోయిందని సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు చేతిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, బీజేఎల్పీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి కీలు బొమ్మల్లా మారిపోయారని అన్నారు. ఇక నుంచి హరీష్ కార్యక్రమాలను కేటీఆర్ కంటే ఎక్కువగా ప్రచారం వచ్చే విధంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రణాళిక చేస్తోందని చెందారు. తెలంగాణ రాజకీయాల్లో ఇద్దరు కీలక నేతలు.. హరీష్ రావు, ఈటల రాజేందర్ వ్యూహంలో ఇప్పుడు బీజేపీ చిక్కిందని అన్నారు. ప్రస్తుతం సామ చేసిన ఈ వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో హీట్ పెంచింది. మరోసారి హరీష్ రావు బీజేపీ తీర్థం పుచ్చుకుంటారనే వార్తలకు ఆద్యం పోసినట్టయింది. -మిగతా2లో

## ఓటరు లిస్టులో పేర్లు మిస్సింగ్.. హైకోర్టులో పిటిషన్



తెలంగాణపత్రికప్రతినిధి: పంచాయతీ ఎన్నికల సందడి కొనసాగుతోన్న వేళ రాష్ట్రంలో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఓటరు లిస్టులో తమ పేర్లు రాలేదంటూ నల్గొండ జిల్లా దామరచర్ల గ్రామ పంచాయతీకి చెందిన ఓటరు బంటు రేణుక రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆమె పిటిషన్‌పై మరో రెండు రోజుల్లో విచారణ జరగనుంది. అయితే, మహబూబ్ నగర్ డీఎస్పీకి కూతురు అయిన రేణుక ఈ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలని అనుకుంది. -మిగతా2లో

## కేసులు పెడితే భయపడేది లేదు




తెలంగాణపత్రికప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి వీరు ఆర్థిక సహాయం అందించారన్నారు. ప్రైవేట్ సంస్థల్లో పని చేసిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉండవని.. ఈ నేపథ్యంలో ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ సిబ్బందిని మంచి ఆలోచనతో వీరు ఆర్థికంగా ఆదుకున్నారని గుర్తు చేశారు. పత్రికను తిరిగి నడిపించాలనే ఉద్దేశ్యంతో బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంత మంది కాంగ్రెస్ పార్టీ నేతలను తీసుకున్నారన్నారు. -మిగతా2లో

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్.. అన్ని రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానాలు

వివరాలు2లో

## బాచుపల్లిలో ఇద్దరు ఇంటర్ విద్యార్థుల సూసైడ్.!

తెలంగాణపత్రికప్రతినిధి: నగరంలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు విద్యార్థులు సూసైడ్ చేసుకున్నారు. వేర్వేరు కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న వీరు ఇలా ఆత్మహత్యకు పాల్పడటం తీవ్ర కలకలం రేపుతోందిఓ ప్రైవేట్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న 16 ఏళ్ల మిగతా2లో



## కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరు.. జగదీశ్ రెడ్డి ఫైర్



తెలంగాణపత్రికప్రతినిధి: కోనసీమకు తెలంగాణ దిష్టి తగిలిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజుల తర్వాత స్పందించిన మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుపై మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరని విమర్శించారు. కొందరు వాటర్‌లో నీళ్లు కలుపుకుని స్పృహ కోల్పోతున్నారని ఎద్దేవా చేశారు. మరికొందరు కమిషన్లు పంచుకునే పనిలో -మిగతా2లో

## పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదు: మంత్రి కోమటిరెడ్డి



తెలంగాణపత్రికప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసి తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో -మిగతా2లో



## 26 మంది మావోయిస్టులకు రిమాండ్ పొడిగింపు

తెలంగాణపత్రికప్రతినిధి: కృష్ణా జిల్లాలోని పెనమలూరులో అరెస్టు చేసిన 26 మంది మావోయిస్టులకు కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. వారిని పోలీసులు విజయవాడ కోర్టులో వర్చువల్‌గా హాజరుపరిచారు. విచారణ జరిపిన కోర్టు, వారికి రిమాండ్‌ను ఈ నెల 15 వరకు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అరెస్ట్ అయిన ఈ మావోయిస్టులపై విచారణ కొనసాగుతోంది. భద్రతా కారణాల దృష్ట్యా వారిని నేరుగా కోర్టులో హాజరుపరచకుండా వర్చువల్ విధానాన్ని అనుసరించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

## గ్లోబల్ సమ్మిట్‌పై సమీక్ష.. అధికారులకు మంత్రి శ్రీధర్ బాబు కీలక ఆదేశాలు

-మొదటి పేజీ **తరువాయి:** ఈ సందర్భంగా అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి.. 6వ తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని ఉన్నతాధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి భారీగా ప్రతినిధులు హైదరాబాద్ తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. అలాగే భద్రతను సైతం కట్టుదిట్టం చేస్తుంది. అందుకోసం డీజీపీ శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.

## ఓటరు లిస్టులో పేర్లు మిస్సింగ్.. హైకోర్టులో పిటిషన్

-మొదటి పేజీ **తరువాయి:** అయితే, మహబూబ్ నగర్ డీఎస్పీకి కూతురు అయిన రేణుక ఈ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయాలని అనుకుంది. తీరా చూస్తే ఓటరు జాబితాలో తన పేరు లేకపోవడంతో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. కోర్టు సూచనాప్రాయంగా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయాలని చెప్పినట్లుగా సమాచారం. కాగా, ఓటరు జాబితా నుంచి అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా ఓటును తొలగిస్తే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-226 కింద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసే అధికారం ఉంది.

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్.. అన్ని రాష్ట్రాల సీఎంలకు ఆహ్వానాలు

-మొదటి పేజీ **తరువాయి:** తెలంగాణలో గ్లోబల్ సమ్మిట్ కోసం ఏర్పాట్లు ఘనంగా జరుగుతున్నాయి. ఈ నెల 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాల్సిందిగా వివిధ రంగాలకు చెందిన మూడు వేల మంది ప్రతినిధులకు ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపారు. అలాగే అన్ని రాష్ట్రాల సీఎంలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారు. అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించే బాధ్యతలను మంత్రులకు అప్పగించారు .గ్లోబల్ సమ్మిట్ కోసం ప్రత్యేక వేదికను ఫ్యూచర్ సిటీలో రూపొందిస్తున్నారు. సమ్మిట్‌లో భాగంగా మూడు వేల డ్రోన్లతో షోను ఏర్పాటు చేస్తున్నారు. సమ్మిట్‌లో కీలక ఒప్పందాల చేసుకునేందుకు పలువురు పెట్టుబడి దారులు ముందుకు వస్తున్నారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌లో ప్రభుత్వం ప్రత్యేక పాలసీని ప్రకటించనుంది. ఇంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న కార్యక్రమానికి వీలైనంత మంది ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరైతే బాగుంటుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. రాష్ట్రాల వారీగా ఆ బాధ్యతలను మంత్రులకు అప్పగించారు.

## కాంగ్రెస్ మంత్రులు స్పృహలో లేరు..

-మొదటి పేజీ **తరువాయి:** పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై పది రోజులకు స్పందించడం హాస్యాస్పదమని జగదీశ్ రెడ్డి అన్నారు. ఒక ప్రాంతం, ఒక మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడితే వాటిని ఉపసంహరించుకోవాలని సూచించారు. ఉద్యమ సమయంలో తామెప్పుడూ ప్రాంతాలను దూషించలేదని తెలిపారు. అన్నదమ్ములుగా విడిపోయి వేర్వేరుగా కలిసి బతుకుదామని కేసీఆర్ ఆనాడే చెప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత కేసీఆర్ నీడలో హైదరాబాద్‌లో ప్రశాంతంగా ఉన్నామని ఏపీ ప్రజలే చెప్పారని గుర్తుచేశారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటే మంచిదని హితవుపలికారు. పవన్ కల్యాణ్ సినిమాలను ఆపుతామని ఇక్కడి మంత్రి కామెడీగా మాట్లాడుతున్నారని కోమటిరెడ్డిని ఉద్దేశించి జగదీశ్ రెడ్డి విమర్శించారు. వాస్తవానికి అభిమానం వేరు.. రాజకీయం వేరు అని చెప్పారు. తమ అభిమాన హీరోగా ఎవరి సినిమాలనైనా ప్రజలు ఆదరిస్తారని తెలిపారు. పది రోజుల తర్వాత కాంగ్రెస్ మంత్రులు స్పందించిన తీరు ఇద్దరిలో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగినట్టుందని విమర్శించారు. కండ్ల ముందు కృష్ణా నీళ్లు తీసుకెళ్తుంటే అప్పుడూ అలసత్వమే అని మండిపడ్డారు. వాటర్ నీళ్లు, కమిషన్లపై పెట్టిన దృష్టి అభివృద్ధిపై పెడితే మంచిదని సూచించారు.ద

## పెరూలో విరిగిపడిన కొండచరియలు..

-మొదటి పేజీ **తరువాయి:** మధ్య పెరూలోని ఒక నది ఓడరేవు వద్ద రెండు పడవలు కొండచరియలు విరిగి పడటంతో సోమవారం ముగ్గురు పిల్లలు సహా కనీసం 12 మంది మరణించగా, మరికొంత గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. ఉకాయాలిలోని అమెజాన్ అడవి ప్రాంతంలోని ఇపారియా ఓడరేవు వద్ద కొండచరియలు విరిగిపడిన రెండు నౌకలు మునిగిపోయాయని ఆండినా వార్తా సంస్థ ఉదహరించిన పోలీసు నివేదిక తెలిపింది. బోటులో ఎంతమంది ఉన్నారో నిర్ధారించబడలేదు. కానీ సిఓఈఎన్ జాతీయ అత్యవసర కార్యకలాపాల కేంద్రం ఒకదానిలో దాదాపు 50 మంది ప్రయాణికులు ఉన్నారని, రెండవదానిలో ఎవరూ లేరని తెలిపింది. తొమ్మిది మృతదేహాలను వెలికితీయగా, 25 మంది గాయపడినట్లు నివేదించబడిందని చెప్పారు.

## అడియాల జైలు పరిసరాల్లో 144 సెక్షన్

-మొదటి పేజీ **తరువాయి:** తమ నాయకుడి ఆరోగ్య వివరాలు వెల్లడించాలని, సంప్రదింపులకు అనుమతి ఇవ్వాలని నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇమ్రాన్ ఖాన్ సోదరీమణులు అడియాల జైలు వద్దకు వెళ్లి ఆయనను కలువడానికి ప్రయత్నించారు. ఈక్రమంలోని జైలు సిబ్బంది వారితో అనుచితంగా ప్రవర్తించారని సోషల్ మీడియా వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న పీటీఐ కార్యకర్తలు పెద్దయెత్తున అడియాల జైలు వద్దకు భారీగా చేరుకున్నారు. పాక్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదలు చేస్తూ బైటాయించారు. దీంతో స్పందించిన పాక్ ప్రభుత్వం ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆయన మృతి పట్ల వస్తున్న వార్తలు అవాస్తవమని ఓ ప్రకటనలో వెల్లడించింది. సర్కార్ ప్రకటనపై నమ్మకంలేని పీటీఐ శ్రేణులు అడియాల జైలు వద్ద నిరసనలు నిర్వహిస్తున్నారు. దీంతో ఎలాంటి నిరసనలకు అనుమతి లేదని, 144 సెక్షన్ విధిస్తున్నట్లు ప్రకటించింది.

## తెలంగాణ ఫిఫా.. మరో రెండు ఫుట్‌బాల్ అకాడమీల ప్రకటన!

-మొదటి పేజీ **తరువాయి:** భారత ఫుట్‌బాల్ చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం మొదలు కానుంది. దేశంలోనే తొలి మహిళా ఫుట్‌బాల్ అకాడమీపై మరో కీలక అడుగు ముందుకు పడనుంది. దీనికి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదిక కానుంది. ఈ నెల 8, 9న భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న సదస్సులో.. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు సంబంధించిన ప్రధాన భాగస్వామ్యాలను ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడాకారుల అభివృద్ధికి వీలుగా రెండు కొత్త ఫుట్‌బాల్ అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించనుంది. ఈ అకాడమీలు ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ , అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య సహకారంతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో దేశంలోనే తొలి మహిళా ఫుట్‌బాల్ అకాడమీని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ చర్యలు తెలంగాణను క్రీడలకు ముఖ్య కేంద్రంగా మార్చడానికి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రతిభావంతులను అభివృద్ధి చేయడానికి, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. **ఈ అకాడమీలు ఎందుకంటే..?** రాష్ట్రంలో అట్టడుగు స్థాయి నుంచి ఫుట్‌బాల్ ప్రతిభను గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ ఇవ్వడానికి ఈ అకాడమీలు కృషి చేస్తాయి. ఈ అకాడమీల ద్వారా క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ లభిస్తుంది. కాగా ఇదివరకే హైదరాబాద్‌లో బాలికల కోసం భారతదేశపు మొట్టమొదటి టాలెంట్ అకాడమీని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదనంగా రానున్న ఈ రెండు అకాడమీలు రాష్ట్రంలో ఫుట్‌బాల్ వాతావరణాన్ని మరింత పటిష్టం చేస్తాయని భావిస్తున్నారు. ఈ కీలక ప్రకటన ద్వారా తెలంగాణను క్రీడలకు ముఖ్య కేంద్రంగా మార్చడంతో పాటు, క్రీడల ద్వారా ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించేందుకు కూడా ఈ సమ్మిట్ దోహదపడుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

## హరీష్ రావు చేతిలోకి బీజేపీ.. సామ రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు!

**గులాబీ గూటి నుంచి..**

హరీష్ రావు బీజేపీలో చేరుతారంటూ వస్తున్న వార్తలు కొత్తేమి కాదు. గతంలో కూడా హరీష్ గులాబీ గూటి నుంచి ఎగిరిపోయి కాషాయ జెండా కప్పుకుంటున్నారని అనేక వార్తలు వచ్చాయి. ఈ వార్తలపై హరీష్ రావు పలుమార్లు స్పందించారు. ఆ వార్తలను ఖండించారు. తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని క్లారిటీ ఇచ్చారు. అయితే ఇటీవల బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయబడ్డ ఎమ్మెల్సీ కవిత హరీష్ రావుపై సంచలన ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. హరీష్ రావుతో జాగ్రత్తగా ఉండాలని కేసీఆర్, కేటీఆర్ లకు కవిత సూచనలు చేశారు. కాగా కవిత కూడా హరీష్ రావు బీజేపీ నేతలతో టచ్ లో ఉన్నారని పరోక్షంగా హింట్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరి త్వరలో తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిమాణాలు జరుగుతాయని సామ రామ్మోహన్ రెడ్డి చేసిన ట్వీట్ నిజమవుతుందా? లేదా? అనేది వేచి చూడాలి.

# కేసులు పెడితే భయపడేది లేదు

-మొదటి పేజీ **తరువాయి:** కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నిర్ణయించి.. నేషనల్ హెరాల్డ్ పత్రిక పునరుద్దరించే ప్రక్రియను వారు చేపట్టారని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. మంగళవారం హైదరాబాద్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశంలో కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను ఆయన సోదాహరణంగా వివరించారు. ఉస్మానియాను ప్రపంచస్థాయిలో నిలబెడతాం: సీఎం రేవంత్ డిసెంబర్ 7వ తేదీన ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్తామని చెప్పారు. ఈ యూనివర్సిటీ అభివృద్ధికి ఎంత ఖర్చు అయినా నిధులు కేటాయిస్తామన్నారు. ఓయూను ప్రపంచస్థాయిలో నిలబెడతామని ఆయన ప్రకటించారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామన్నారు. 9వ తేదీన తెలంగాణ - 2047 పాలసీ డాక్యుమెంట్ ఆవిష్కరణ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి దిగ్గజ నేతల సలహాలు సైతం తీసుకున్నామని పేర్కొన్నారు.

**ఓఆర్ఆర్ బయటకు పరిశ్రమలు..**

కోర్ అర్బన్‌ను క్యూర్ చేయాలని తాము నిర్ణయించామన్నారు. కాలుష్య కారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తున్నామని స్పష్టం చేశారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ, పరిశ్రమల తరలింపు తదితర అంశాలు తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని వివరించారు. కొన్ని పరిశ్రమలు నడిచే పరిస్థితి లేక మూతపడ్డాయన్నారు. మరికొన్ని పరిశ్రమల ఊరు, నగరం నడిబొడ్డున ఉన్నాయని.. ఆయా పరిశ్రమలను తరిలిస్తే కొంత భూమి అందుబాటులోకి వస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

**బీఆర్ఎస్‌పై ఫైర్..**

అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకెళు _్తన్నామన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు ఒక్క ఎయిర్‌పోర్టు కూడా తేలేదంటూ బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4 ఎయిర్‌పోర్టులు తెచ్చామని గుర్తు చేశారు. సంక్షోభంలో ఉన్న తెలంగాణను సంక్షేమం దిశగా తీసుకెళ్తున్నామని వివరించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ ఎకానమీ రాష్ట్రంగా చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు. అందరి కృషితో తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు.

**డీసీసీలకు వార్నింగ్..**

కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. కోటి మంది మహిళలకు చీరలు అందించడమే తమ లక్ష్యమన్నారు. చీరలు అందలేదంటూ ఫిర్యాదులు వస్తే అందుకు డీసీసీలదే బాధ్యత అంటూ సీఎం హెచ్చరించారు. డిసెంబర్ నెలాఖరులోగా మహిళలందరికీ చీరలు అందించాలని డీసీసీలకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## బాచుపల్లిలో ఇద్దరు ఇంటర్ విద్యార్థుల సూసైడ్.!

-మొదటి పేజీ **తరువాయి:** నగరంలోని బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు విద్యార్థులు సూసైడ్ చేసుకున్నారు. వేర్వేరు కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న వీరు ఇలా ఆత్మహత్యకు పాల్పడటం తీవ్ర కలకలం రేపుతోంది. ఓ ప్రైవేట్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న 16 ఏళ్ల ఓ విద్యార్థిని కళాశాలలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈమె సొంతూరు మహబూబ్ నగర్ జిల్లా మక్తల్. అయితే.. ఈమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. హాస్టల్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక గాంధీ ఆస్పత్రికి తరలించారు.

**ప్రగతినగర్‌లో మరో విద్యార్థి..**

మరో ఘటనలో బాచుపల్లి పీఎస్ పరిధి ప్రగతి నగర్‌లోని ఓ ప్రైవేట్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి కూడా బలవన్మరణానికి పాల్పడ్డాడు . ఇంట్లో ఉరివేసుకున్న అతని ఆత్మహత్యకు గల కారణాలు తెలియలేదు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. శవపరీక్షల కోసం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు.

## పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదు: మంత్రి కోమటిరెడ్డి

-మొదటి పేజీ **తరువాయి:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు రాజకీయాలు తెలియదని తెలంగాణ రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. పవన్ కల్యాణ్ తెలిసి తెలియకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. డిప్యూటీ సీఎం కాగానే ఆయన ఏదేదో మాట్లాడుతున్నారని తెలిపారు. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోనసీమలో పర్యటించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ ప్రజలకు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను ఆయన డిమాండ్ చేశారు. పవన్ క్షమాపణ చెబితే.. తెలంగాణలో ఆయన సినిమా ఒకటి, రెండు రోజులు ఆడుతుందన్నారు. లేకుంటే సినిమాలు ఆడవని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. పవన్ కల్యాణ్ సోదరుడు చిరంజీవి సూపర్ మ్యాన్ అని ఈ సందర్భంగా అభివర్ణించారు. ఆయనకు రాజకీయాలతో సంబంధం లేదని గుర్తు చేశారు. అన్ని తెలుసుకుని మాట్లాడితే మంచిదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు మంత్రి హితవు పలికారు.దపవన్ కల్యాణ్ వ్యాఖ్యల వల్ల తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తాము ఎంతో నష్టపోయామని ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ ఆదాయాన్ని విశాఖపట్నం, కాకినాడ, తిరుపతికే వాడుకున్నారని వివరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ వల్ల నష్టపోయామని ఆరోపించారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి చెప్పుకొచ్చారు.

## బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు ఐదేండ్ల జైలుశిక్ష

-మొదటి పేజీ **తరువాయి:** అవినీతి ఆరోపణలపై బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఐదేండ్ల జైలు శిక్షను విధిస్తూ ఢాకా కోర్టు సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ ప్రధాని సోదరి షేక్ రెహానాకు కూడా ఈ కేసులో ఏడేండ్ల శిక్షను విధించారు. రెహానా కుమార్తె, బ్రిటీష్ ఎంపీ తులిప్ సిద్ధికి కి రెండేండ్ల శిక్ష పడింది. ఢాకాలోని పూర్వాచల్ ఏరియాలో ప్రభుత్వ ప్లాట్‌ల అక్రమ కేటాయింపు కేసులో ఢాకా ప్రత్యేక న్యాయమూర్తి-4 రబీల్ ఆలం ఈ తీర్పు వెలువరించారు. గతేడాది నమోదైన ఈ కేసులో మొత్తంగా షేక్ హసీనాపై ఆమె కుటుంబ సభ్యులపై వేర్వేరుగా ఆరు కేసులను బంగ్లాదేశ్ అవినీతి నిరోధక కమిషన్ (ఏసీసీ) నమోదు చేసింది. కాగా, అంతకుముందు అవినీతి కేసులో హసీనాకు 21ఏండ్ల జైలు శిక్ష విధిస్తూ గురువారం ఢాకా కోర్టు మరో ఉత్తర్వు వెలువరించింది. మూడు ప్లాట్‌లకు సంబంధించిన అవినీతి, అక్రమాల కేసుల్లో ఒక్కోదానికి ఏడేళ్లచొప్పున శిక్ష పడింది. ఆ మిగిలిన మూడు కేసుల్లో తీర్పు సోమవారం వెలువడింది. షేక్ హసీనా కుమారుడు సాజిబ్ వజీద్‌కు ఐదేండ్లు జైలు శిక్ష, లక్ష టాకాల జరిమానా విధించారు. కుమార్తె సైమా వజీద్ పుతుల్‌కు ఐదేండ్లు శిక్ష పడింది. గతేడాది ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు,అల్లర్లను అమానుషంగా అణచివేసిన కేసులో అంతర్జాతీయ నేరాల ట్రిబ్యునల్ ఇప్పటికే షేక్ హసీనాకు ఉరిశిక్ష విధించింది. ఈ కేసుల్లో వీరందరూ పరారీలో వుండడంతో వీరి తరపు న్యాయవాది ఎవరూ వాదనలు వినిపించలేదు.

# బోధన్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్ అంకిత్

**-మునిసిపల్ ఆఫీసులో తప్పనిసరిగా సీసీ కెమెరాలు పెట్టాలి**

తెలంగాణ పత్రిక. బోధన్. డిసెంబర్ 2.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మునిసిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అతను కలెక్టర్ అంకిత్ మరియు ఆయనతో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహా మున్సిపల్ కమిషనర్ కృష్ణ యాదవ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు మున్సిపల్ కార్యాలయంలో ఉన్న ఆఫీస్ ల లో తప్పనిసరిగా సిసి కెమెరాలు పెట్టించాలని అలాగే సకాలంలో బకాయిలు వసూలు చేయాలని సమయపాలన కూడా పాటించాలని లేనిపక్షంలో తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని అదన పు కలెక్టర్ అంకిత్ బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మామతో కలిసి మాట్లాడారు అనంతరం జి టుడే న్యూస్ ఎడిటర్ నాసర్ మిర్జా అదనపు కలెక్టర్కు కలిసి ఆఫీసుల్లో కెమెరా ఆఫ్ ఉంటున్నాయి అధికారులు సమయపాలన పాటించడం లేదంటూ కలెక్టర్కు వివరించడం జరిగింది. అలాగే ఒక వ్యాపారి దుకాణం డి ఆక్టివేట్ చేశారని చట్టపరమైన పత్రాలు అన్నీ ఉన్నా కూడా ఇలా చేయడం సరి కాదన్నారు ఇట్టి విషయాన్ని కలెక్టర్ అంకిత్ కమిషనర్ను ఈ విషయంపై తప్పనిసరిగా చర్య తీసుకోవాలని అన్నారు. సిసి కెమెరాలు ఆఫ్ ఉండడం వలన ఏ రాస్మెంట్ ఎక్కువగా జరుగుతుందని ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు జావేద్ అ లీ ఆందోళన వ్యక్తం చేశారు ప్రజల నుండి వచ్చిన వినతిపత్రాలను వెంటనే పరిష్కరించాలని అదరపు



కలెక్టర్ అధికారులకు సూచించారు

# పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-ఎస్సై వంశీకృష్ణ**

గంగాధర, డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక) :



గంగాధర మండలంలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మండల ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్సై వంశీకృష్ణ పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ప్రజలకు పలు సూచనలు జారీ చేసారు. స్వేచ్ఛా, నిష్పక్షపాత ఎన్నికలు జరగాలంటే ప్రతి ఓటరు బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టం,శాంతి పరిరక్షణకు ప్రజల సహకారం అత్యంత ముఖ్యమని ఎస్సై పేర్కొన్నారు. రాజకీయ కారణాలతో వివాదాలు, గుంపుల ఘర్షణలు సృష్టించే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు. సామరస్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అక్రమ ప్రయోజనాల కోసం డబ్బు, మద్యం, బహుమతులు స్వీకరించడం నేరమని, ఇలాంటి చర్యల్లో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా తప్పుడు ప్రచారం, పుకార్లు వ్యాప్తి చేయడం కూడా శాంతి భద్రతలకు ప్రమాదకరమని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని అనుమానాస్పద కదలికలు, బెదిరింపులు, అక్రమ రవాణా లేదా బహుమతుల పంపిణీ కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై వంశీకృష్ణ పేర్కొన్నారు.

# ద్వారకుంట బిఆర్ఎస్ బలపరిచిన టిడిపి సర్పంచ్ అభ్యర్థిగా చవుడా వెంకటరామయ్య నామినేషన్ దాఖలు

కోదాడ : డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక)



బిఆర్ఎస్ బలపరిచిన టిడిపి అభ్యర్థిగా కోదాడ మండలం ద్వారకుంట గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా చవుడా రామయ్య నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి చెవుడా రామయ్య మాట్లాడుతూ. గ్రామ ప్రజలు ఓటు వేసి గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని. అనేక మౌలిక సమస్యలపై ఏర్పాటుకు పాటుబడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి వీరబాబు, పెట్టల శోభన్ బాబు తదితరులు నాయకులు కార్యకర్తలు పెద్దలు పాల్గొన్నారు.

# పాలేరులో కాంగ్రెస్ జోరు

**- హస్తం గూటికి 20కి బీఆర్ఎస్ కుటుంబాలు**

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం రూరల్ కూసుమంచి గ్రామ పంచాయతీ ఎన్నికల సమయం దగ్గరపడుతుండటంతో పాలేరు నియోజకవర్గ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఖమ్మం రూరల్, కూసుమంచి మండలాల నుంచి ఇరవై కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో మంగళవారం చేరాయి.

**తీర్థాల నుంచి 10 కుటుంబాల చేరిక**

ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామానికి చెందిన పది కుటుంబాలు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకొన్నాయి. బోడా వెంకన్న ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. చేరిన వారిలో భూక్యా బాస్ నాయక్, భూక్యా మోతిలాల్, సీతల అనంతరాములు, సీతల వీరన్న, సీతల నాగరాజు, సీతల శంకర్, భూక్యా బాస్, తేజావత్ శివ, తేజావత్ సురేష్ తదితరులు ఉన్నారు. వీరికి ఖమ్మంలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. మంగళిబండ తండా నుంచి ఉప సర్పంచ్ సహా.



**మంగళితండా నుంచి**

అదేవిధంగా కూసుమంచి మండలం మంగళితండా నుంచి కూడా బీఆర్ఎస్‌కు చెందిన ఉప సర్పంచ్ తేజావత్ బాలకృష్ణ సహా మరో పది కుటుంబాలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకొన్నారు. తేజావత్ సుబాస్, తేజావత్ నరేష్, బానోత్ శ్రీను, తేజావత్ శోభన్, తేజావత్ కృష్ణ, తేజావత్ గోపి, బానోతు సింహాద్రి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కూడా క్యాంపు కార్యాలయంలో తుంబూరు దయాకర్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తేజావత్ వెంకట్, తేజావత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్లాప్ ఏరియా అదనంగా పెంచితే ఇందిరమ్మ బిల్లులు చెల్లింపులు ఉండవు ఏఈ వసంత

ఓదెల డిసెంబర్ 02(తెలంగాణ పత్రిక)

ఇందిరమ్మ ఇండ్లను దళారుల మాటలు నమ్మి స్లాపును అదనంగా ఏరియా నిర్మాణం చేస్తే ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు చెల్లింపులు నిలిపివేయ పడతాయని హౌసింగ్ ఏఈ వసంత తెలిపారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఓదెల మండలంలోని 22 గ్రామాలలో ఇందిరమ్మ గృహనిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పైలెట్ విలేజ్ శానగొండ లో 218 ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడం జరిగిందని ఇందులో 41 గృహాలకు నిర్మాణ పనులు జరుగుతున్నాయని . మిగతా 177 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు నిర్మాణ పనులు చేయలేకపోతున్నారని వాటిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంజూరును రద్దు చేయడం జరిగిందని అన్నారు మిగతా 21 (గ్రామాలలో 468 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం జరిగిందని. అందులో కూడా 64 ఇండ్ల లబ్దిదారులు నిర్మాణ పనులు చేయనందున క్యాన్సల్ ప్రపోజల్ ఇవ్వడం జరిగిందని అన్నారు అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సంబంధిత పై అధికారుల సుంచనల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ఖర్చులు తగ్గించుకొని, పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు సూచించారు. దళారులను నమ్మి స్లాప్ ఏరియాను ఎక్కువ నిర్మాణం చేస్తే ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు ఇవ్వడం జరగదని , స్లాబ్ ఏరియాను 800 - 900 చదరపు అడుగులకు పరిమితం మాత్రమే చేయాలన్నారు. ఇప్పటినుండి 1000 చదరపు అడుగులుగు మించితే చెల్లింపులు ఉండవని ఏ ఈ వసంత తెలిపారు



# రామచంద్రపురం డివిజన్ అభివృద్ధిలో దూసుకుపోతుంది

**-మల్లికార్జున నగర్ కాలనీలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్‌లో సమస్యలను ఒక్కొటిగా తగ్గిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుండగా, మల్లికార్జున నగర్ కాలనీలోని చివరి ప్రధాన సమస్య అయిన డ్రైనేజ్ సమస్యకు నేటితో పరిష్కారం లభించింది. ఈ సందర్భంగా రోడ్ నం: 4, 6 ప్రాంతాల్లో డ్రైనేజ్ సమస్యను తొలగించేందుకు సుమారు 35 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యుడు, రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రఘురాం రెడ్డి మరియు కాలనీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కాలనీలో నిలకడగా సమస్యలను పరిష్కరిస్తూ వస్తున్నందుకు కాలనీ మహిళలు, వాసులు పుష్పగుచ్ఛాలు అందిస్తూ, మంగళహారతులతో తమ అభిమానాన్ని వ్యక్తపరిచారు. డివిజన్‌లోని అన్ని కాలనీల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరిస్తూ, రామచంద్రపురం డివిజన్‌ను హైదరాబాద్ నగరంలోని ఒక ఆదర్శ డివిజన్‌గా మార్చుతున్నారని కాలనీ మహిళలు, వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, బలరాం, శాంతిరామ్, బసవరాజ్, భాను ప్రసాద్, సత్యనారాయణ, శేఖర్ రెడ్డి, నర్సింహ గౌడ్, దేవదాస్, వెంకటేశ్వర్లు, రామ్మోహన్, చారి తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సైజ్ అధికారులు చెట్లను నరికినందుకు జరిమానా విధించిన అటవీ శాఖ అధికారులు

తెలంగాణ పత్రిక. ప్రెస్ రిపోర్టర్ మోహన్ బోధన్. డిసెంబర్ 2.




నిజాంబాద్ జిల్లా బోధన్ మండలంలోని ఎక్సైజ్ అధికారులు తమ కార్యాలయంలో ఉన్న చెట్లను అనుమతి లేకుండా నరికినందుకు అటవీశాఖ అధికారులు ఎక్సైజ్ శాఖ అధికారులకు జరిమానా 3.490 రూపాయలు విధించారు ఎక్సైజ్ శాఖ కు వాల్టా చట్టం వహించదా అనే వార్త కథనానికి స్పందించిన అటవీశాఖ అధికారులు చెట్లు నారికేటప్పుడు అటవీశాఖ అధికారుల అనుమతులు ఉండాలి లేనిఎడల వారికీ జరిమానా విధించడం జరుగుతుందని. మొదటి నుండి ఎక్సైస్ శాఖ వా రు నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు శాఖ అధికారులు విధించిన జరిమానా నిదర్శనంగా మారుతుందని ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ వారు తమ తీరు మార్చుకొని మెరుగైన సేవలు అందించాలని కోరుతున్నారు

# డీసీసీ ప్రెసిడెంట్ దీపక్ జాన్ కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత కే.కే.డీ

కూకట్‌పల్లి డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక)



డీసీసీ ప్రెసిడెంట్ గా నియమితులైన దీపక్ జాన్ (టీ.జీ.సీ.ఎం.ఎఫ్.సీ)ను కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంతమాల కిషోర్ కుమార్ రెడ్డి (కే.కే.డి) మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీని నమ్ముకుని కష్టపడి పని చేసే ప్రతిఒక్కరికి కాంగ్రెస్ లో ఖచ్చితంగా సముచిత స్థానం, సరైన గౌరవం లభిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో ప్రగతిపథంలో పయనిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనకు అన్నివర్గాల ప్రజల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక)



ఏపీలోని గుడివాడ నియోజకవర్గం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జన్మదినోత్సవాన్ని ఆయన అభిమానులు కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. రమ్య గ్రౌండ్ పరిసరాల్లో కార్యకర్తలు, తెలుగుదేశం అభిమానులు భారీగా తరలివచ్చి కేక్ కట్ చేసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా కెపిహెచ్‌బీ, ఈఎస్ఐ ఆసుపత్రి ప్రాంతంలో నిరుపేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించి పెద్దఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని జేఎన్‌టీయూ శివాలయంలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అట్లూరి దీపక్ చౌదరి, చెరుకూరి రవి, కంకణంపాటి కృష్ణ కిషోర్, ఆర్.కే.చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మొగుళ్ళపల్లి మండల తహసిల్దార్ తల్లి మృతి

**-పరామర్శించిన పలువురు ప్రముఖులు**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, తెలంగాణ పత్రిక( డిసెంబర్, 2)



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల తహసీల్దార్ జాలి సునీతా రెడ్డి తల్లి జాలి వెంకటలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న మండలంలోని పలువురు ప్రముఖులు తహసిల్దార్ ను పరామర్శించి, ఓదార్చారు. వృత్తిరీత్యా మొగుళ్ళపల్లి మండల తహసిల్దార్ గా బాధ్యతలను చేపట్టినప్పటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ.. హాలో విశేష సేవలు అందించి..మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న జాలి సునీతా రెడ్డి తల్లి మరణ వార్త తెలియగానే మొగుళ్ళపల్లి మండలంలోని ప్రజలు ఫోన్ ద్వారా ఆమెకు సానుభూతిని తెలియజేశారు.

# వ్యాసెక్టమీ శాస్త్ర చికిత్స పై అవగాహన

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక

కుటుంబ నియంత్రణలో భాగంగా మగవారి వ్యాసెక్టమీ శస్త్రచికిత్స చాలా సురక్షితమైనది, సులభమైనదని ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ మాధుకర్ తెలిపారు. కట్టు-కుట్టు లేకుండా తక్కువ సమయంలో పూర్తయ్యే ఈ శస్త్రచికిత్సకు భవిష్యత్తులో రీవర్సల్ అవకాశమూ ఉంటుందని చెప్పారు. డిసెంబర్ 4న పటాన్‌చేరు ఏరియా హాస్పిటల్‌లో వ్యాసెక్టమీ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సందేహాలు ఉంటే స్థానిక వైద్యులు లేదా ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. మహిళల్లో ఆరోగ్య సమస్యలు తగ్గాలంటే మగవారే ముందుకు వచ్చి వ్యాసెక్టమీ చేయించుకోవాలని వైద్యాధికారి తెలిపారు.

## పార్కర్ పరిశ్రమలో కార్మికుడు ఆకస్మిక మృతి

**-నష్టపరిహారం కోసం కుటుంబ సభ్యుల ఆందోళన**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పారిశ్రామిక వాడలోని పార్కర్ పరిశ్రమలో ఓ కార్మికుడు ఆకస్మికంగా కుప్పకూలి మృతి చెందిన ఘటన కలకలం రేపింది. పెద్ద కాంజర్ల గ్రామానికి చెందిన కుమ్మరి కుమార్ (48) గత ఏడాదిన్నరగా కాంట్రాక్టు విధానంలో హౌస్‌కీపింగ్ విభాగంలో పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం ఫస్ట్ షిఫ్ట్‌కు హాజరై పనిలో ఉన్న సమయంలో అకస్మాత్తుగా అపస్మారక స్థితిలోకి వెళ్లి కుప్పకూలారు. యాజమాన్యం అతన్ని అత్యవసరంగా హాస్పిటల్‌కు తరలించినా, పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. అనంతరం మృతదేహాన్ని కంపెనీ వద్దకు తీసుకువచ్చిన కుటుంబ సభ్యులు, సహోద్యోగులు న్యాయమైన నష్టపరిహారం ఇవ్వాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు. అయితే యాజమాన్యం ఒక్క లక్ష రూపాయలే ఇస్తామని చెప్పడంతో బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "మనిషి ప్రాణం విలువ లక్ష రూపాయలా?" అంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ఇలాంటి ఘటన వాళ్లకే జరిగితే కూడా ఇదే చేస్తారా అని ప్రశ్నిస్తున్నారు. ఇదిలా ఉండగా, కుటుంబ సభ్యులను అక్కడి నుంచి వెళ్లగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించగా, న్యాయం జరిగేంత వరకు అక్కడి నుంచి వెళ్లబోమని వారు స్పష్టం చేశారు.

## ఎంపీలు వద్దిరాజు, సురేష్ రెడ్డి,దీవకొండ,బండి రాజ్యసభ ఛైర్మన్ రాధాకృష్ణన్ కు శుభాకాంక్షలు



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర,విప్ దీవకొండ దామోదర్ రావు,రాజ్యసభలో వారి సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డిలు ఛైర్మన్ సీ.పీ.రాధాకృష్ణన్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఉప రాష్ట్రపతిగా ఉన్న వారే రాజ్యసభ ఛైర్మన్ గా కూడా బాధ్యతలు నిర్వర్తిస్తారన్న విషయం తెలిసిందే.పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమైన సందర్భంగా ఎంపీలు సురేష్ రెడ్డి, రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డిలు మంగళవారం ఛైర్మన్ ఛాంబర్ లో రాధాకృష్ణన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## గుడిబండ సర్పంచ్ అభ్యర్థిగా మందుల నాగయ్య నామినేషన్ దాఖలు.

కోదాడ : డిసెంబర్02(తెలంగాణ పత్రిక)



కోదాడ మండల పరిధిలోని గుడిబండ గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మందుల నాగయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గుడిబండ గ్రామములో ర్యాలీ నిర్వహించి గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో మంగళవారం నామినేషన్లు దాఖలు చేశారు ఈ సందర్భంగా కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఇర్ల నర్సింహారెడ్డి మాట్లాడుతూ గుడిబండ గ్రామ ప్రజలు. మందుల నాగయ్య ను గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాడని తెలిపారు గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు పరిష్కారానికి నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమములో ఎస్ ప్రసాదరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఎరగాని లక్ష్మయ్య కుక్కలకు సైదులు సోంబంగు శ్రీను మాదాసు నాగరాజు దానియేలు ఇస్సాకు జానీ మేస్త్రి రఫీ రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించండి

**-ప్రజలకు అందుబాటులో ఉంటా..అభివృద్ధి చేస్తా**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ( డిసెంబర్, 2):



గ్రామానికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఇప్పలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి కేతిపెల్లి రమాదేవి ప్రజలను వేడుకుంటున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన తన భర్త కేతిపెల్లి వెంకట్ రెడ్డి మాజీ ఉపసర్పంచ్ గా ప్రజలకు అందుబాటులో ఉంటూ..గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసేవాడని, గ్రామ ఉపసర్పంచ్ గా ఉంటూ..రూ: 22 లక్షల వ్యయంతో గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం, కుటుంబ సభ్యుల సహకారంతో రైతులకు ఉపయోగపడే విధంగా వ్యవసాయ భూములకు మట్టిరోడ్ల నిర్మాణం చేపట్టి..రైతులు సులభంగా వారి పంట చేనులకు వెళ్లే విధంగా సొంత నిధులను వెచ్చించి.. రైతుల కోసం విశేష కృషి చేశాడని, ప్రజల సహకారంతో గ్రామంలో పోచమ్మ తల్లి గుడి నిర్మాణం చేపట్టడం, రూ. 3 లక్షలతో సొంతంగా గ్రామ పంచాయతీకి భూమిని కొనుగోలు చేసి ఇవ్వడం, గ్రామంలో పలు శుభకార్యాలు, అశుభ కార్యాలకు అందుబాటులో ఉంటూ..ప్రజల మన్ననలు పొందడంతో నిస్వార్థ సేవకు నిలువెత్తు రూపమైన ఆ కుటుంబాన్ని గెలిపించేందుకు ఇప్పలపల్లి గ్రామ ప్రజలు సుముఖంగా ఉన్నట్లు సమాచారం. తనను సర్పంచ్ గా గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ..ప్రజాసేవకే పునరంకితమవుతానని, ప్రజల ఆశీస్సులు, గ్రామ పెద్దల సహకారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తానని, ప్రజలకు ఏ సమస్య వచ్చిన అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తానని, సర్పంచ్ అభ్యర్థి రమాదేవి ప్రజలను వేడుకుంటున్నారు. అదేవిధంగా ఉప్పలపల్లి గ్రామంలో భూలక్ష్మి వేడుకలను నిర్వహించేందుకు తాను తన కుటుంబ సభ్యులు పూర్తిగా గ్రామస్తులకు సహకరిస్తామని తెలిపారు. సేవే మార్గం-సేవే లక్ష్యంగా పనిచేస్తున్న కేతిపెల్లి రమాదేవి వైపై ఇప్పలపల్లి గ్రామస్తులు మొగ్గ చూపడం విశేషం.

# దార్శనికుల నుంచి ప్రేరణ పొందాలి

**-విద్యార్థులకు ఐఐటీ-హైదరాబాద్ డైరెక్టర్ డా. బీ.ఎస్. మూర్తి ఉద్బోధ**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక





నిజమైన ఆవిష్కరణకు ఎలాంటి క్రమశిక్షణా గోడలు ఉండవని, ఆచార్య జగదీష్ చంద్ర బోస్ వంటి దార్శనికుల జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలవాలన్నారు ఐఐటీ-హైదరాబాద్ డైరెక్టర్ డా. బీ.ఎస్. మూర్తి. జేసీ బోస్ 167వ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మంగళవారం జరిగిన 'పాపులర్ సైన్స్ అండ్ ఇన్నోవేషన్ ఇన్ టెక్నాలజీ' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. జీవశాస్త్రానికి మించి మైక్రోవేవ్‌లు, ప్రారంభ టెలికమ్యూనికేషన్ రంగాలకు జేసీ బోస్ చేసిన సేవలను గుర్తుచేస్తూ, అటువంటి మహనీయుల్ని చూసి యువత ఆత్మవిశ్వాసం పెంచుకోవాలని సూచించారు. వికసిత్ భారత్-ఆత్మనిర్భర్ భారత్ దృక్పథంతో దేశం సాంకేతికంగా, పరిశోధనాపరంగా దూసుకెళ్తోందని డా. మూర్తి పేర్కొన్నారు. ప్రాథమిక పరిశోధన, క్షిపణి సాంకేతికత, అణుశక్తి వంటి రంగాల్లో భారత్ సాధించిన పురోగతి గర్వకారణమన్నారు. దిగుమతులపై ఆధారాన్ని తగ్గించి స్వావలంబన పెంపొందించాలంటే ఇదే వేగం కొనసాగాలన్నారు. ఐఐటీ-హైదరాబాద్‌లో అమల్లో ఉన్న ఆవిష్కరణ ఆధారిత పాఠ్య నిర్మాణాన్ని వివరించిన ఆయన, ఆరు మాడ్యూల్ సెమిస్టర్ విధానం, మైక్రో-క్రెడిట్ కోర్సులు, ఇంజనీరింగ్ సైన్స్ అనేది ఫిక్స్‌డ్ సిలబస్ లేని ప్రత్యేక కోర్సు అని తెలిపారు. దేశంలోని అన్ని విద్యార్థులకు అందుబాటులో ఉండేలా టెక్నాలజీ ఇన్నోవేషన్ పార్క్ (TIP), ఓపెన్ టు ఆల్ టెక్నాలజీస్ (OAT) ద్వారా 560 పరిశోధనా సౌకర్యాలను తెరవడం తమ లక్ష్యమన్నారు. అన్ని వయస్సుల వారికి 20 ఆన్‌లైన్ కోర్సులు అందిస్తున్నట్టు వెల్లడించారు."మీరు ఎలా ఉన్నారో అదే మీరు" అనే సూత్రాన్ని ఉటంకిస్తూ, పెద్ద కలలు కనాలని, ధైర్యమైన ఆకాంక్షలతో ముందుకు రావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అంతర్విభాగ సహకారమే ప్రభావవంతమైన ఆవిష్కరణకు పునాది అని గుర్తుచేశారు. బీటెక్ తొలి ఏడాది నుంచే ఆవిష్కరణను ప్రోత్సహించే 'భారతి' అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు చెప్పారు. అంతర్-ఐఐటీల అండర్ గ్రాడ్యుయేట్ ఇన్నోవేషన్ మీట్ కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, విశిష్ట ఆచార్యులు డా. శ్రీవరి చంద్రశేఖర్, ప్రొఫెసర్ బీ.వీ.ఆర్. టాటా డా. మూర్తిని శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. డా. ఎం. రెజా పర్యవేక్షణలో, లైఫ్ సైన్సెస్ అధ్యాపకురాలు డా. జి. నిహారిక ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. లయోలా అకాడమీ (130), సాయి సుధీర్ డిగ్రీ కళాశాల (70), సెయింట్ ఆంథోనీ డిగ్రీ కళాశాల, సంగారెడ్డి (60) తదితర సంస్థల విద్యార్థులతో పాటు గీతం విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

# అభివృద్ధిలో పరిశ్రమల భాగస్వామ్యం మరింత పెరగాలి

**-ముత్తంగిలో మూడు కోట్ల రూపాయల**

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక





అభివృద్ధి కార్యక్రమాల అంశంలో పరిశ్రమలు తమ సామాజిక సేవ పథకం ద్వారా మరిన్ని నిధులు కేటాయించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగిలో శాండ్విక్ పరిశ్రమ సౌజన్యంతో కోటి రూపాయలతో చేపట్టిన ఆర్వో వాటర్ ఏటీఎం, బయో కంపోసిట్ కేంద్రం, అంగన్వాడి ప్రాథమిక పాఠశాలలపై ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్, సోలార్ స్ట్రీట్ లైట్స్, ఎలక్ట్రిక్ చెత్త సేకరణ ఆటోలను ఆయన ప్రారంభించారు. అనంతరం ముత్తంగి డిఎన్ కాలనీ నుండి పాశమైలారం 100 ఫీట్ల రహదారి వరకు రెండు కోట్ల పదిలక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సిసి మరియు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముత్తంగి అభివృద్ధి కోసం శాండ్విక్ పరిశ్రమ అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమల సిఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, శాండ్విక్ పరిశ్రమ సిఎస్ఆర్ రెడ్డి రవి అరోరా, సీనియర్ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస రెడ్డి, మేరాజ్ ఖాన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అక్కన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరికలు

అక్కన్నపేట. తెలంగాణ పత్రిక.



అక్కన్నపేట మండల కేంద్రంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి గారి అధ్యక్షతన బిజెపిలో చేరిన కాంగ్రెస్ పార్టీ నుంచి దాసరి కృష్ణ జంగంపల్లి రాంబాబు బండి నవీన్ జంగపల్లి శివ మల్లంపల్లి గ్రామానికి చెందిన గిరిమల రాజు కాంగ్రెస్ నుండి బిజెపిలో చేరినారు వారు బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధి పట్ల ఆకర్షితులై దేశ భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలను శ్రీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారి అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఈరోజు బిజెపిలో చేరడం మాకు ఎంతో సంతోషం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎంతగానో అభివృద్ధి పనులను అందిస్తున్న పార్టీ అని వారు ఆశ బావ వ్యక్తపరుస్తూ సంతోషంగా ఈరోజు బిజెపిలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్ మడక రవికుమార్. బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ కర్నాకంటీ శ్రీశైలం. నూనావత్ మోహన్ నాయక్. గూగులోతు తిరుపతి నాయక్ .తీగల చంద్రం. సలేంద్ర తిరుపతి. బత్తిని జీవను. కోమటి శ్రీనివాస్ వేముల శ్రీనివాస్ ఇటుకల రాజశేఖర్. జన్నారపు విష్ణు. జంగపల్లి యాదగిరి. మిట్టపల్లి కుమార్. జిల్లా కనుకయ్య. దూలం మల్లేశం. మిట్టపల్లి సత్యనారాయణ తంగళ్ళపల్లి రాహుల్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమం పారదర్శక పాలన లక్ష్యంతో ముందుకు వెళ్తా

**-గ్రామ అభివృద్దే శ్వాసగా పని చేస్తా**
**-అభివృద్ధికి అహర్నిశలు కృషిచేస్తా**
**-కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎలికేటిభరత్**

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 2:(తెలంగాణ పత్రిక):-





రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా మంగళవారం మూడవ రోజు వామపక్షాలు కాంగ్రెస్ పొత్తుతో బలపరిచిన లక్ష్మీదేవిగూడెం అభ్యర్థి ఎలికేటి భరత్ 8 మంది వార్డు మెంబర్లు మంగళవారం ఆమనగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ శాఖలు చేశారు ఈ సందర్భంగా లక్ష్మీదేవిగూడెం గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అంగరంగ వైభవంగా బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి ఎలికేటి భరత్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. దేశానికి పట్టుకొమ్మలు గ్రామాలు. గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా గ్రామం కోసం మీ సేవకుడిగా పని చేస్తానని పారదర్శక పాలన సమాన అభివృద్ధిగా పని చేస్తానని అన్నారు. ప్రజలతో కలిసి గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ప్రతి కుటుంబానికి మేలు చేసేలా గ్రామంలోనే ఉంటూ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదమే నా గెలుపుకు లక్ష్యమని అన్నారు. ఒక్కసారి సర్పంచ్ గా నన్ను గెలిపించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్యే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. విద్యావంతులు కావడంతో గ్రామంలోని ప్రతి సమస్యపై అవగాహన ఉన్న నాయకుడిగా ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని, గ్రామ ప్రజల సమిష్టి కృషితో గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి గ్రామస్తుల సహాయంతో గ్రామపంచాయతీ అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సిపిఎం పార్టీ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రేశం జర్నలిస్ట్ కాలనీలో పొగమంచు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక



ఇంద్రేశం జర్నలిస్ట్ కాలనీ ప్రాంతం దట్టమైన పొగమంచుతో కమ్ముకుంది. ఒక్కసారిగా పెరిగిన చలి ప్రభావంతో రోడ్లపై దృశ్యమానత తగ్గిపోయి, స్థానికులు తమ దైనందిన కార్యకలాపాల్లో ఇబ్బందులకు గురయ్యారు. ప్రత్యేకంగా ఉదయం ప్రయాణికులు నెమ్మదిగా వాహనాలు నడుపుతూ జాగ్రత్తలు పాటించారు. వాతావరణ పరిస్థితుల కారణంగా వచ్చే రెండు మూడు రోజుల పాటు ఇలాంటి పొగమంచు కొనసాగే అవకాశం ఉందని అధికారులు సూచించారు.

## రంగాపురం గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా

**-ఇంజ పల్లి వనజ.**

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (తెలంగాణ పత్రిక)



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళ పల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఇంజపల్లి వనజ ఎస్ సి రిజర్వేషన్ రావడం తో గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన రమణారెడ్డి. ఆశీస్సులతో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బల్గురి తిరుపతిరావు. అండ దండలతో నామినేషన్ వేశానని ప్రజలు నన్ను ఆదరించి సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని విలేకరులకు తెలిపారు.

# ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించండి

**- ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుంది.**
**-సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి.**

హుజురాబాద్ డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక)

గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ ఎర్రజెండాకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాలన్నారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామఅభివృద్ధిజరుగు తుందన్నారు. పార్టీ అభ్యర్థులకు ప్రజలు మద్దతు తెలిపి అత్యధిక స్థానాల్లో గెలిపించాలన్నారు.

**మానేరు చెక్ డ్యాం ఘటనపై జ్యూడిషియల్ విచారణ చేయాలి**



పది రోజుల క్రితం తనుగుల గ్రామ సమీపంలోని మానేరు వాగు పై నిర్మించిన చెక్ డాం ధ్వంసమైన ఘటనపై జ్యుడీషియల్ విచారణ చేయాలని డిమాండ్ చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయంలో మానేరు వాగులో 24 కోట్లతో చెక్ డ్యాము నిర్మించారని, రాత్రికి రాత్రి చెక్ డాం ఎలా కృంగిపోయిందో విచారణ చేపట్టి దోషులను బహిర్గతం చేసి, కఠినంగా శిక్షించాలి అన్నారు. రైతులకు మత్స్యకారుల ఉపాధికి ఎంతగానో ఉపయోగపడే ఈ చెక్ డాం ధ్వంసం కావడంతో నీళ్లు లేక తమ భూముల్లో పంటలు పండే పరిస్థితులు ఉండవని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. చెక్ డాం ధ్వంసం పై అధికార,ప్రధాన ప్రతిపక్ష పార్టీల నాయకులు సవాళు ప్రతి సవాళ్లు విసురుకోవడం కాకుండా రైతుల పక్షాన నిలబడాలన్నారు. ఇసుక మాఫియా అరాచకాలపై సమగ్రమైన లోతైన దర్యాప్తు జరపాలన్నారు. తమ వ్యాపారానికి అడ్డుగా ఉందని చెక్ డాంను కూల్చివేశారా లేక నాసిరకం పనులతో నిర్మించడం మూలంగా కూలిందా అనే విషయాలు పూర్తిస్థాయిలో విచారణ చేసి నిజాలను ప్రజల ముందు ఉంచాలన్నారు. విచారణను వేగవంతం చేసి ఘటనకు బాధ్యులైన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శీలం అశోక్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, బైరం సమ్మయ్య, కుసుమ రవి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రను తిరగరాయనున్న మాజీ సర్పంచ్ సతీమణులు

భిక్కనూరు, డిసెంబర్ 02 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగడంతో పల్లె రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. ముఖ్యంగా కామారెడ్డి జిల్లాలోని భిక్కనూరు గ్రామ సర్పంచ్ ఎన్నిక ఈసారి జిల్లా లోనే ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే, ఈసారి సర్పంచ్ పీఠం కోసం ముగ్గురు మాజీ సర్పంచుల సతీమణులు, శ్రీమతి బండి చంద్రకళ రాములు, శ్రీమతి పెద్ద బచ్చు గారి సరిత నరసింహారెడ్డి, శ్రీమతి తునికి ప్రత్యూష వేణు, ప్రధాన పోటీదారులుగా బరిలోకి దిగారు. పాత నాయకుల వారసత్వాన్ని మోస్తూ, పాలన పగ్గాలు చేపట్టేందుకు మహిళా అభ్యర్థులు రంగంలోకి దిగడంతో భిక్కనూరు రాజకీయం సరికొత్త మలుపు తిరిగింది..గ్రామంలో తమ భర్తలు గతంలో చేసిన అభివృద్ధి, వారికి ప్రజల్లో ఉన్న గుర్తింపునే ఈ అభ్యర్థులు ప్రధాన అస్త్రాలుగా మలుచుకుంటున్నారు. కొన్నేళ్లుగా భిక్కనూరు రాజకీయాలను శాసించిన కీలక నాయకులు ఈసారి పరోక్షంగా, తమ సతీమణుల ద్వారా ప్రత్యక్ష ఎన్నికల్లోకి అడుగుపెట్టారు. ప్రచారం, హామీలుగతంలో సర్పంచులుగా పనిచేసిన వారి భార్యలు కావడంతో, వారి ప్రచార వ్యూహాలు, ఓటర్లను ఆకర్షించే విధానాలు కూడా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. నిన్నటి అభివృద్ధినేటి వాగ్దానం ఒక అభ్యర్థి తన భర్త హయాంలో పూర్తి చేసిన రోడ్లు, డ్రైనేజీలు, ప్రభుత్వ పథకాల అమలును




గుర్తు చేస్తూ... "మిగిలిన పనులను తాను పూర్తి చేస్తానని" హామీ ఇస్తున్నారు. మరొక అభ్యర్థి, గత పాలకుల విధానాలను విమర్శిస్తూ, "గ్రామానికి మరింత పారదర్శకమైన, క్రియాశీలకమైన పాలనను అందిస్తానని," మహిళల సమస్యలు, యువత ఉపాధి అవకాశాలపై దృష్టి సారిస్తానని చెబుతున్నారు. ఈ మాజీ సర్పంచులు తెర వెనుక తమ సతీమణులకు వ్యూహకర్తలుగా వ్యవహరిస్తూ, ఎన్నికల నిర్వహణ, బూత్ మేనేజ్‌మెంట్ వంటి కీలక బాధ్యతలు పర్యవేక్షిస్తున్నట్లు సమాచారం. మహిళా పాలన దిశగా. సర్పంచ్ స్థానం జనరల్ (మహిళా) రిజర్వేషన్ కావడంతో కీలక నాయకుల సతీమణులు పోటీకి దిగడం, అనేది స్థానిక రాజకీయాల్లో మహిళల పాత్ర పెరుగుతున్నదనే దానికి సంకేతం. భర్తల అనుభవంతో పాటు, తమదైన శైలిలో పాలన అందిస్తామని మహిళా అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సతీమణుల పోటీ భిక్కనూరు ఓటర్లకు ఒక విభిన్నమైన ఎంపికను ఇచ్చింది. అనుభవం ఉన్న కుటుంబాల నుంచే అభ్యర్థులు ఉన్నా, వారికి ఓటు వేయాలా లేక ఈసారి కొత్త ముఖానికి అవకాశం ఇవ్వాలా అనేది ఓటర్లు ఆలోచిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు ఏకమవుతాయో, లేక మాజీ సర్పంచుల సతీమణుల్లో ఎవరు విజేతగా నిలిచి భిక్కనూరు గ్రామ పాలన పగ్గాలు చేపడతారో చూడాలి. ఈ హై-వోల్టేజ్ పోరులో ప్రజాతీర్పు ఎలా ఉంటుందనేది వేచి చూడాలి.

# ఎన్నికల సామాగ్రీ తరలింపునకు సిద్ధం

జన్నారం మండల ప్రతినిధి డిసెంబర్ 2(తెలంగాణ పత్రిక)



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని వివిధ గ్రామాలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల సామాగ్రీ తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.
ఇందులో భాగంగా మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో ఎన్నికల నిర్వాహణకు అవసరమైన సామాగ్రిని ఎంపీడీఓ ఆఫీస్ అధికారులు మంగళవారం సిద్ధం చేశారు. వాటిని ఆయా గ్రామాల్లోని పోలింగ్ బూతులకు తరలించి ఎన్నికలు సమగ్రంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని మండల అధికారులు వివరించారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ కు సన్మానం

జన్నారం మండల ప్రతినిధి డిసెంబర్ 2(తెలంగాణ పత్రిక)



సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని విశ్వబ్రాహ్మణ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల గంగాధర్ కోరారు.
జన్నారం మండలం లింగయ్యపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి వనిత- శ్రీనివాస్ ఏకగ్రీవంగా నూతన సర్పంచిగా ఎన్నికయ్యారు. దీంతో ఆ సంఘం నాయకులు మంగళవారం దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు యశోద గురువయ్య,మండల అధ్యక్షుడు వేయికండ్ల రవి చారి, రేండ్లగూడ అధ్యక్షుడు లక్ష్మణ చారి, తదితరులు ఉన్నారు.

# తూము భాస్కరరావు సేవలు చిరస్మరణీయం : శ్రావణ్ కుమార్

కూకట్‌పల్లి డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక)



మూసాపేట్ అభివృద్ధికి, పేదప్రజల అభ్యున్నతికి దిగంగత సీనియర్ నాయకులు తూము భాస్కరరావు చేసిన సేవలు చిరస్మరణీయమని డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ అన్నారు. భాస్కరరావు జయంతి సందర్భంగా మంగళవారం మూసాపేట్ లో ఆయన చిత్రపటానికి శ్రావణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, యువ నాయకులు తూము నిఖిల్ కుమార్, తూము నర్సింగ్ రావు, వేణు, కర్క పెంటయ్య, గోపాల్, శైలేష్, పలువురు ప్రముఖులు పాల్గొని భాస్కరరావు చిత్రపటానికి నివాళులర్పించి పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

# మూడో విడత నామినేషన్లకు సర్వం సిద్ధం



ముధోల్:02డిసెంబర్(తెలంగాణ పత్రిక)

మూడో విడత నామినేషన్ల కు సర్వం సిద్ధం చేసినట్లు ఎంపీడీవో లవ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిష త్ కార్యాలయంలో నామినేషన్ల సామాగ్రిని పంచాయతీ కార్యదర్శుల కు అధికారులు అందజేశారు. మండ లంలోని 19 గ్రామ పంచాయతీలకు జరిగే ఎన్నికలకు 5 నామినేషన్ కేంద్రాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎ లాంటి పొరపాట్లు తప్పులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచా యతీ కార్యదర్శులకు అధికారులు సూచించారు.

# బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో గిరి ప్రదక్షిణ రహదారి ఏర్పాటు చేయాలి: BJP అమీన్‌పూర్ డిమాండ్

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక



బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం పరిసరాల్లో గిరి ప్రదక్షిణ సౌకర్యాలను తక్షణం ఏర్పాటు చేయాలని అమీన్‌పూర్ భారతీయ జనతా పార్టీ ప్రతినిధులు దేవస్థాన చైర్మన్ సుధాకర్ యాదవ్ ను కోరారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రముఖ పవిత్రక్షేత్రంగా పేరుపొందిన ఈ దేవాలయాన్ని శివరాత్రి, కార్తీక మాసం, శ్రావణ మాసం సందర్భంగా లక్షలాది మంది భక్తులు సందర్శిస్తున్న నేపథ్యంలో, భక్తుల సౌకర్యార్థం గిరి ప్రదక్షిణ మార్గం అత్యవసరమని వారు సూచించారు. శివాలయం, వెంకటేశ్వర ఆలయం, నిర్మాణంలో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయం, గోమాత గోశాలను కలుపుతూ ఒక సమగ్ర గిరి ప్రదక్షిణ రహదారి ఏర్పాటు చేస్తే భక్తులకు సౌకర్యం కలగడమే కాకుండా దేవాలయ భూములను కాపాడటానికి కూడా ఇది ఉపయోగపడుతుందని వారు తెలిపారు. దేవస్థాన అభివృద్ధి దృష్ట్యా గిరి ప్రదక్షిణ రహదారి ఏర్పాటుకు తక్షణ చర్యలు తీసుకోవాలని %దీజ్రీ% రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెలి రవీందర్ మరియు అమీన్‌పూర్ నాయకులు చైర్మన్‌ని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఈవో శశిధర్ గుప్త ,ఆలయ ప్రధాన అర్చకులు ప్రహ్లాద్, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లోబిసిపిఐ అభ్యర్థులను గెలిపించండి.

**-సిపిఐ తోనే పేదల్లో మార్పు..**
**-దామరచర్ల సిపిఐ కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్.**

మిర్యాలగూడ ప్రతినిధి//డిసెంబర్ 2:(తెలంగాణ పత్రిక):-



ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కొరకు పనిచేసే సిపిఐ అభ్యర్థులను సర్పంచ్ లు గా గెలిపించాలని సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. రెండో విడత జరగబోయే స్థానిక సంస్థల గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని మంగళవారం దామరచర్ల విలేకరుల సమావేశంలో సిపిఐ దామరచర్ల కార్యదర్శి పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని గ్రామాలలో వార్డు సభ్యులను సర్పంచ్ అభ్యర్థులను తప్పక గెలిపించాలని అన్నారు. పార్టీ కార్యకర్తలను కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశవాదులను, అవినీతిపరులను ఓడించాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసే సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. సిపిఐ అభ్యర్థులు అయితే గ్రామాలను మరింత అభివృద్ధి చేసికోవచ్చునని, సంపాదన కాకుండా ప్రజల కొరకు పని చేస్తారని ఆయన అన్నారు. వేరే పార్టీ వారు అయితే ఎన్నికల్లో ఓడినా, పదవీ కాలం పూర్తి కాగానే ఆ తర్వాత మళ్ళీ ప్రజలకు కనపడరని, అందుకే ప్రజల మధ్యన ఉండి ప్రజల కోసం పనిచేసే సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. కార్యకర్తలు అందరూ కష్టపడి సిపిఐ అభ్యర్థిని గెలిపించి గ్రామం లో కమ్యూనిస్టుల సత్తా చాటాలని, అలాగే కలిసి వచ్చే పార్టీలను కలుపుకొని పోయి గెలుపుని సాధించాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో సిపిఐ సహాయ కార్యదర్శి ధనావత్ శాంత, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దిరావత్ లింగ నాయక్, సీనియర్ నాయకులు జమ్ముల కోటయ్య, గజ్జల లక్ష్మీనరసింహారెడ్డి, భాగం శేషయ్య, శుద్ధ బోయిన రాములు, పేరుపొంగు లక్ష్మయ్య, చక్రి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఒత్తిడికి దూరంగా ఉండాలి




జన్నారం మండల ప్రతినిధి డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక)

ప్రజలు ఒత్తిడికి దూరంగా ఉండాలని జాతీయ మానసిక ఆరోగ్య సర్వే ఇన్వెస్టిగేటర్స్ డాక్టర్ వామన్ కుల్కర్ని సూచించారు. ప్రజల మానసిక ఆరోగ్య స్థితి, జీవనశైలి సమస్యలు, ఆరోగ్య అవగాహన స్థాయిని అంచనా వేయడానికి జన్నారం మండలంలోని రోటి గూడ, మల్యాల గ్రామాలలో సర్వే నిర్వహించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా

**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక

కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ సాయి శివ నగర్ లో 90 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన రోడ్డు పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎన్నో యేండ్ల నుండి తమ కాలనీ కి రోడ్డు లేక నరక యాతన పడుతున్నాం అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రోడ్డు మంజూరు చేయడం అభినందనీయం అని వారు తెలిపారు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షుడు బైరీ నవీన్ గౌడ్ కాలనీ వాసులు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఖాజాపూర్ గ్రామంలో విషాదం...
## రెండేళ్ల కుమారుడుతో కలిసి తల్లి ఉరివేసుకొని మృతి

మెదక్ జిల్లా చిన్న శంకరం పేట డిసెంబర్ 3 (తెలంగాణ పత్రిక)



తన ఇంట్లో తల్లి రెండేళ్ల కొడుకు ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన చిన్న శంకరంపేట మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖాజాపూర్ గ్రామానికి చెందిన అఖిల (24) తన రెండేళ్ల కుమారుడు రియాన్ గౌడ్ తో కలిసి ఇంట్లో తోఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అఖిల వివాహమై మూడు సంవత్సరాలు జరగగా, ఏడాది క్రితం రామాయంపేటలో ప్రమాదవశాస్తు భర్త ప్రవీణ్ గౌడ్ మృతి చెందాడు. దీంతో తన కుమారునితో కలిసి తల్లిగారిల్లులై న నార్సింగి మండలం సంకాపూర్ గ్రామం నుండి ఆదివారం అఖిల అత్తగారు, ఇంటికి వచ్చారు బంధువులతో సంకాపూర్ గ్రామానికి వెళ్లి మాట్లాడి ఖాజాపూర్ తన ఇంటికి అత్తగారు తీసుకొచ్చారని తెలిపారు. మంగళవారం ఉదమంగళవారం యం అంతలోనే తన అత్త ఇంట్లోకి వెళ్లి చూడగా, డోర్ పెట్టుకొని ఉందని చుట్టుపక్కల వారికి విషయం తెలపడంతో వారు వచ్చి ఇంటి తలుపులు తీయగా అఖిల చిన్నారి కుమారుడు ఉరి వేసుకుని ఉన్నట్లు తెలిపారు.ఈ విషయం తెలుసుకున్న రామయంపేట సిఐ వెంకట రాజా గౌడ్, చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ గౌడ్ సంఘటన స్థలానికి వెళ్లి విచారించారు. శవాలను పోస్టుమార్టం నిమిత్తం. రామయంపేట ఆసుపత్రికి తరలించారు. మృతిరాలీ మేనమామ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొంది

## .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మఒడి కార్యక్రమం

**.గర్భిణి స్త్రీలకు అన్ని పరీక్షలు నిర్వహించారు**

భిక్కనూరు డిసెంబర్ 02 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు అమ్మఒడి కార్యక్రమం వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో నిర్వహించారు, మండలంలోని ఏడు ఉప కేంద్రాల నుండి గర్భిణీ స్త్రీలను తీసుకొని వచ్చి గర్భిణీ స్త్రీలకు రక్త పరీక్షలు, ఎత్తు, బరువు, అత్యవసర గర్భిణీ స్త్రీలను కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేయడమైనది వారిని అంబులెన్స్ లో తీసుకెళ్లడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ, ల్యాబ్ టెక్నీషియన్ వనశ్రీ, సూపర్వైజర్ సువర్ణ, ఏఎన్ఎం మాధవి మరియు ఆశ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శ్రీరామకాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక





ఉప్పల్ డివిజన్ లోని శ్రీరామ కాలనీ లో 44 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి దృష్టికి ఇటీవల కాలనీల వాసులు రోడ్డు సమస్యలను తెచ్చారు దీనిపై స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సీసీ రోడ్డు పనులు ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారుమంగళవారం సీసీ రోడ్డు పనులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పనులను పరిశీలించారు .

ఈ కార్యక్రమం లో డిఈ వెన్నెల గౌడ్ ఏఈ రాజ్ కుమార్ మోత్కూరి కృష్ణ శర్మ బిక్కుమల్ల అంజయ్య గుప్తా సల్ల ప్రభాకర్ రెడ్డి, శమీర్పేట్ రాకేష్ రెడ్డి, బిక్కుమాల సంతోష్ గుప్తా సంతోష్ బసవరాజు హరి గుప్తా ప్రశాంత్ రెడ్డి కాలనీవాసులు పాల్గొన్నారు

## టిబ్రేవాలా పరిశ్రమలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్

**-20 ఏళ్లుగా పనిచేస్తున్న మహిళా కార్మికులను తొలగించడం అన్యాయం:**

**-సిఐటియు జిల్లా నాయకులు నాయిని నరసింహారెడ్డి**

పటాన్‌చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక



రామచంద్రపురం అశోక్‌నగర్ పారిశ్రామిక ప్రాంతంలో గల టిబ్రేవాలా ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మహిళా కార్మికులను అకారణంగా తొలగించడం తీవ్ర అన్యాయమని సిఐటియు జిల్లా నాయకులు నాయిని నరసింహారెడ్డి ఖండించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మహిళా కార్మికులను ఒక్కసారిగా విధుల నుంచి తొలగించడం దారుణమని ఆయన పేర్కొన్నారు. ఈఎస్ఐ, పిఎఫ్, సెలవులు సహా కనీస కార్మిక చట్టాలను అమలు చేయకుండా, తక్కువ వేతనాలతో కొత్త కార్మికులను చేర్చుకోవడమే లక్ష్యంగా సీనియర్ మహిళా కార్మికులను తొలగించడం యాజమాన్య దుర్వినియోగమని విమర్శించారు. ఇరవై సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషిస్తున్న మహిళా కార్మికులను ఒక్కసారిగా రోడ్డున పడేయడం అమానుషమని నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్యాయంగా తొలగించిన యాజమాన్యంపై వెంటనే చర్యలు తీసుకుని, కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీలత, విజయలక్ష్మి, మల్లేశ్వరి, వెంకటేశ్వరి, రామలక్ష్మి, ఫరీన, వి.విజయలక్ష్మి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మీర్పేట్ HB కాలనీ డివిజన్ లో గ్యార్వి షరీఫ్ వేడుకలు

**-ముఖ్య అతిథిగా హాజరైన పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక





కాంగ్రెస్ సీనియర్ నాయకులు రహీముద్దిన్ ఆహ్వానం మేరకు గ్వారీ షరీఫ్ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుములపరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గ్యార్వి షరీఫ్ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు భక్తి, ఐక్యత ఆధ్యాత్మిక ఐక్యతతో నిండిన రోజన్నారు అందరికీ గ్యార్వి షరీఫ్ ఆశీర్వాదాలు, శాంతి, శ్రేయస్సు ఆనందం చేకూరాలని ప్రార్థిస్తూ ఈ కార్యక్రమం ద్వారా సమాజాన్ని ఐక్య పరచి మత సామరస్యంతో దైవ ప్రార్థనలు చేసి ఆశీర్వాదాలు పొందే భాగ్యం లభిస్తుందని తాను విశ్వాసిస్తానన్నారు భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ఐక్యతను సూచిస్తుందని కాంగ్రెస్ ఈ ఐక్యతా సిద్ధాంతాన్ని బలంగా విశ్వసిస్తూ పాటిస్తుందన్నారు. మత రాజకీయాలకు దేశంలో ఇక కాలం చెల్లనుందన్నారు ప్రేమ సోదరభావంతో మెలగాలని అన్ని మతాల సంప్రదాయాలను గౌరవించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రహీముద్దీన్ మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు గ్యార్వి షరీఫ్ వేడుకలో ప్రియతమ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరు కావడంతో ఈ కార్యక్రమానికి గొప్ప విలువను ప్రోత్సాహన్నందించిందన్నారు. ఆయన హృదయపూర్వక మాటలు మార్గదర్శకత్వం అని, హాజరైన ప్రతి ఒక్కరినీ ప్రేరేపించాయి సమాజంలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేశాయన్నారు ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సీతారాంరెడ్డి, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జి విఠల్ నాయక్ జిల్లా ఏఎంసి డైరెక్టర్ పూర్ణ యాదవ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీను, అజీజ్, ఎక్బాల్, నెమలి అనిల్, శ్రీకాంత్ రెడ్డి, రాకేష్ యాదవ్ నాగరాజ్ యాదవ్ సతీష్ యాదవ్ సురేష్ గౌడ్ జానీ బాబు నరేందర్ ఇతరులు పాల్గొన్నారు

## మెగా జాబ్ మేళా నిర్వహణ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**-నిరుద్యోగ యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి.**

**-డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మెగా జాబ్ మేళా నిర్వహణ**

**-జాబ్ మేళాలో పాల్గొననున్న 15 కంపెనీలు**

పెద్దపల్లి,ప్రతినిధి డిసెంబర్ 2 ( తెలంగాణ పత్రిక )






నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో డిసెంబర్ 5న ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా టాస్క్ రీజనల్ ఆధ్వర్యంలో డిసెంబర్ 5న సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు.జాబ్ మేళా కార్యక్రమానికి ఐటి ,ఐటియేతర 15 కంపెనీలు హాజరవుతాయని, డిగ్రీ, బీటెక్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఐటిఐ డిప్లమా కోర్సులు చేసిన నిరుద్యోగ యువత జాబ్ మేళా కు హాజరు కావాలని అన్నారు. కంపెనీ ప్రతినిధులు విద్యార్థులను ఇంటర్వ్యూ నిర్వహించి వివిధ ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందని, అభ్యర్థులకు వయోపరిమితి 18 నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆసక్తిగల నిరుద్యోగ యువత డిసెంబర్ 5న నిర్వహించే జాబ్ మేళా కార్యక్రమానికి 3 నుంచి 4 సెట్ల తమ రెస్యూమ్ కాపీలతో హాజరు కావాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**-సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై గ్రామ అభివృద్ధికి తమ వంతు తోడ్పడుతామని కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్న ఇతర పార్టీల నాయకులు..**

వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 2 ( తెలంగాణ పత్రిక).





వీణవంక మండలం కనపర్తి గ్రామం నుండి బీజేపీ పార్టీ నుండి అల్లపు రెడ్డి పద్మ శ్రీనివాస్ రెడ్డి, కొండల్ రెడ్డి, అల్లపురెడ్డి సమిరెడ్డి, తో పాటు 50 మంది బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరినారు. అలాగే వీణవంక గ్రామానికి చెందిన కొండ్ర లక్ష్మి ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.స్థానిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో వివిధ పార్టీల నుండి చేరికలుజరుగుతున్నాయి. తాజాగా వీణవంక మండలం కనపర్తి గ్రామం మండల బిజెపి పార్టీ నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరిన్నారు .ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారు ప్రణవ్ నాయకత్వంలో పని చేస్తామని,స్థానిక సమస్యలపై గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సర్పంచ్ ఎన్నికల్లో విజయ ఢంకా మోగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్య, కాంగ్రెస్ నాయకులు రజాక్,కనపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీపాల్ రెడ్డి, పర్లపల్లి రమేష్, పర్లపల్లి ప్రసాద్, సదానందం, గోపాల్ రెడ్డి, తో పాటు వీణవంక మండలం కనపర్తి గ్రామం కాంగ్రెస్ నాయకులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి గ్రామస్తులందరం కూస పద్మ రవీందర్ ను గెలిపించుకుంటాం'

బోయినిపల్లి, డిసెంబర్02, తెలంగాణ పత్రిక



నీలోజి పల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కూస పద్మ రవీందర్ సర్పంచ్ ను గ్రామస్తులందరం గెలిపించుకుంటామని గ్రామస్తులు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజి పల్లి గ్రామ సర్పంచ్ కూస పద్మ రవీందర్ కొదురుపాక నామినేషన్ వేయడానికి రాగా, బైక్ భారీ సంఖ్యలో గ్రామస్తులు తరలి వెళ్లారు. నామినేషన్ వేసేందుకు కూస పద్మ రవీందర్ గ్రామస్తుల భారీ మద్దతు మధ్య చేరుకొని, కొదురుపాక లో నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి గ్రామస్తులందరం కూస పద్మ రవీందర్ లకు మద్దతు తెలుపుతున్నట్టు తెలిపారు ఈనెల 14న జరిగే ఎన్నికల్లో ఏకతాటిపై ఓట్లు వేసి గెలిపించుకుంటామని తెలిపారు.

## వార్త రిపోర్టర్ ను పరామర్శించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్

ఓదెల నవంబర్ 02(తెలంగాణ పత్రిక)



ఓదెల వార్త పత్రిక రిపోర్టర్ చెరుకు శంకరయ్య కుమారుడు చెరుకు గణేష్ ఇటీవల మృతి చెందడంతో విషయం తెలుసుకొని వార్త పత్రిక రిపోర్టర్ శంకరయ్యను పరామర్శించిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ తోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోట సత్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా మృతి చెందిన గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి తండ్రి శంకరయ్యకు. మనోధైర్యాన్ని కల్పించారు చేతికి అందిన కొడుకు చెయ్యి జారిపోవడం ఎంతో దురదృష్టకరమని ఇలాంటి పరిస్థితి ఎవరికి రాకూడదు అని ఆవేదన వ్యక్తం చేశారు ఏది ఏమైనా ధైర్యంగా ఉండాలని శంకరయ్య కు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ తో పాటు కోట సత్యనారాయణ రెడ్డి చెరుకు మహేష్ తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్



# బాధిత కుటుంబానికి పరామర్శ

**-పాపని రూపా దేవి రవీందర్ల ఆర్థిక సాయం**

**ఆత్మకూర్: డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక):**



ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన వెలిదె సదానందం మంగళవారం ఉదయం మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న ఆత్మకూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న పాపని రూపా దేవి రవీందర్ లు సదానందం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి తమ తోడ్పాటు అందిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి పెద్దలు , వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# వాకిటి శ్రీహరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు గడ్డం రవి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక**

మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ లో అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తో మర్యాదపూర్వకంగా కలిసిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ప్రమీల మోహన్

**-కాంగ్రెస్ పార్టీతోటే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నప్రేమల మోహన్**

**సంగారెడ్డి డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రేమల మోహన్ నామినేషన్ వేయడం జరిగింది. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో చేస్తున్న అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయని సర్పంచ్ అభ్యర్థి ప్రేమల మోహన్ అన్నారు

# వీణవంకలో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**వీణవంక ప్రతినిధి, డిసెంబర్ 2 ( తెలంగాణ పత్రిక).**

వీణవంక మండల కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం పలు కుటుంబాలను పరామర్శించారు.వీణవంక గ్రామంలో వాడవాడనా బైక్ పై తిరుగుతూ, ఇటీవల మరణించిన కుటుంబాలను, ప్రమాదాలలో గాయపడిన బాధితులను బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి కుటుంబ సభ్యులను, బాధితులను పరామర్శించి, వారి కుటుంబానికి అండగా ఉంటానని ధైర్యం కల్పించారు.వీణవంక గ్రామంలో మంగళవారం వాడవాడనా ఎమ్మెల్యే పర్యటనతో బీఆర్ఎస్ శ్రేణులలో నూతన ఉత్సాహం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ లతా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ భానుచందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్, క్రాంతి కుమార్, యాసిన్, దాసరపు రాజేంద్రప్రసాద్,మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా గురుకుల విద్యార్థిని నందిని బర్త్ డే సెలబ్రేషన్

**డిసెంబర్ 2 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)**



కొనిజర్ల మండలం: తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల డిగ్రీ కళాశాల ఖమ్మం కళాశాలలో చదువుతున్న విద్యార్థిని నందిని జన్మదిన వేడుకను కళాశాల ప్రిన్సిపాల్ రజిని ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజిని మాట్లాడుతూ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని బర్తడే వేడుకను జరుపుకోవడం విద్యార్థినికి బర్త్డే విషెస్ తెలియజేశారు. విద్యార్థినిలు మంచి విద్యాభ్యాసం అభ్యసించి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తల్లిదండ్రుల కు మంచి పేరు ప్రఖ్యాతలు పొందేలా మంచి భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ప్రిన్సిపాల్ బర్త్డే విషెస్ తెలుపుతూ అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు, సిబ్బంది, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొని విద్యార్థిని నందిని కి బర్త్డే విషెస్ తెలియజేశారు

# ఆపరేషన్ 'సాండ్-గన్': జన్నారం అడవిలో రాత్రికి రాత్రే ఉచ్చు!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ డిసెంబర్ 2:**

ఇందన్ పల్లి విభాగం, జన్నారం అటవీ ప్రాంతం:సోమవారం అర్ధరాత్రి వేళ... జన్నారం అటవీ అభివృద్ధి అధికారి (ఎఫ్.డి.ఓ) కార్యాలయం నుండి అందిన అత్యంత కీలక సమాచారం అటవీ సిబ్బందిని ఉరుకులు పరుగులు పెట్టించింది.

**"అడవి గుండెల్లో ఇసుక దోపిడీ!"**

ఆ సమాచారం ఆధారంగా, ఇందన్ పల్లి అటవీ శ్రేణి అధికారి (ఎఫ్.ఆర్.ఓ) లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అటవీ పరిరక్షక దళం వెంటనే రంగంలోకి దిగింది. ఇందన్ పల్లి క్షేత్ర సిబ్బంది రవి, నర్సింగాపూర్ బీట్ సిబ్బంది తన్వీర్, మరియు బేస్ క్యాంప్ ప్రత్యేక బృందం కలిసి, ఇందన్ పల్లి విభాగం పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకోవడంలో విజయం సాధించారు. ఇది కేవలం ఇసుక దొంగతనం కాదు, పర్యావరణ సున్నిత మండలి ని నాశనం చేసే ప్రయత్నం. పట్టుబడిన వాహనంపై చట్టపరంగా కఠిన చర్యలు మొదలయ్యాయి.

**అడవి చట్టం: హెచ్చరిక!**

ఈ సంఘటన అనంతరం అటవీ అధికారులు తీవ్ర హెచ్చరిక జారీ చేశారు: "అడవి దొంగలకు ఇక్కడ స్థానం లేదు! ఇసుక దొంగ అయినా, కలప స్మగ్లర్ అయినా, వన్యప్రాణులను వేటాడేవాడైనా... ఎవరైనా సరే చట్టానికి చిక్కక తప్పదు. అటవీ ప్రాంతంలో జరిగే ప్రతి అక్రమ




రవాణాపై, వేటపై ఉక్కుపాదం మోపుతాం. అడవి సంపదను కాపాడేందుకు మా పోరాటం ఆగదు." అని తెలియజేశారు. ఇటువంటి ఆకస్మిక దాడులు అడవి దొంగల గుండెల్లో గుబులు రేపుతున్నాయి.

# చిల్కానగర్ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ కు ధన్యవాదాలు

**-చిల్కానగర్ ప్రభుత్వ పాఠశాల యాజమాన్యం**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక**

చిలకనగర్ డివిజన్ ప్రభుత్వ పత్రికపాఠశాలలో టీచర్ల కొరత ఉన్నదని చిల్కానగర్ ఎంపీపీస్ గవర్నమెంట్ స్కూల్ యాజమాన్యం ప్రిన్సిపల్ అంజిరెడ్డి చిల్కానగర్ కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ దృష్టికి తేవడం జరిగింది కార్పొరేటర్ గీత ప్రవీణ్ వెంటనే ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి డీఈవో విజయలక్ష్మి ని తెలపడం జరిగింది ప్రభుత్వ పాఠశాల పిల్లలకు క్లాసెస్ కి ఇబ్బంది కలుగుతుందని వెంటనే కొత్త టీచర్లను ఏర్పాటు చేసి



పిల్లల చదువుకు ఇబ్బంది కలగకుండా చూడాలని, చెప్పిన వెంటనే డీఈవో విజయలక్ష్మి నలుగురు నూతన ఉపాధ్యాయులను చిలకానగర్ ప్రభుత్వ పాఠశాలకు డిప్యూటేషన్ పై వేయడం జరిగింది.



వెంటనే స్పందించిన డీఈఓకు అదేవిధంగా ఉప్పల్ శాసనసభ్యులకు బండారీ లక్ష్మారెడ్డికి కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు,

# ABVP నూతన జాతీయ కార్యవర్గ సభ్యులుగా - బోడ.లక్ష్మణ్

**హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.02**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ABVP) 71వ జాతీయ మహాసభలు భగవాన్ బిర్సా ముండా నగర్, డెహ్రాడూన్, ఉత్తర?ండ్ రాష్ట్రంలో నవంబర్ 28 నుండి 30 తేదీలలో విజయవంతంగా పూర్తి చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బోడ.లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కూడా ఇలాంటి మహాసభలు విద్యార్థి పరిషత్ దేశవ్యాప్తంగా ఒక్కొక్క రాష్ట్రంలో నిర్వహించడం జరుగుతుంది. ఈసారి ఈ జాతీయ మహాసభలకు 1,500 మంది ప్రతినిధులు దేశవ్యాప్తంగా పాల్గొనడం జరిగింది. ఈ సభలో జాతీయస్థాయిలో విద్యారంగం పైన జరుగుతున్న అవినీతి అక్రమాలపై తీర్మానం చేయడం జరిగింది. అదేవిధంగా నూతన జాతీయ కమిటీని కూడా ఎన్నుకోవడం జరిగింది. నాకు ఈ కమిటీలో బాధ్యత ఇచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. నేను మహబూబాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థిని. 2014 నుండి నాకు (ABVP) పరిచయం నేను B.COM,MSW పూర్తి చేశాను 2014 నుండి కార్యకర్త 2019 నుండి పూర్తి సమయ కార్యకర్తగా పనిచేస్తున్నాను.

**గతంలో నిర్వహించిన బాధ్యతలు:**

వరంగల్ మహానగర కార్యాలయ కార్యదర్శిగా, వాగ్దేవి నగర్ సహజోనల్ ఇన్చార్జిగా,జోనల్ ఇన్చార్జిగా,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, వరంగల్ మహానగర కార్యదర్శిగా, నల్గొండ నగర,జిల్లా సంఘటన మంత్రిగా, నల్గొండ,సూర్యపేట రెండు జిల్లాల సంఘటన మంత్రిగా, నల్గొండ విభాగ్ సంఘటన మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం (ABVP)మెదక్ విభాగ్ సంఘటన మంత్రి గా పని చేస్తున్నారు.కేంద్రం సంగారెడ్డి ఈ 71 వ జాతీయ మహాసభలలో నాపై నమ్మకం ఉంచి నాకు



జాతీయ కార్యవర్గ సభ్యులు బాధ్యత ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు ప్రొఫెసర్ రఘురాజ్ కిషోర్ తివారి, బాలకృష్ణ జీ,శివకుమార్ జీ,డాక్టర్ మాసడి బాబురావు, రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి, తోట లవన్, విష్ణు, రాజశేఖర్ కి, తెలంగాణ రాష్ట్ర కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ఆలుబాక గోదావరి నదిలో భారీ యంత్రాలతో యదేచ్చగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్న రైజింగ్ కాంట్రాక్టర్

**- మాముళ్ళ మత్తులో మైనింగ్ శాఖ**
**- సోద్యం చేస్తున్న టీజీ ఎండిసి అధికారులు**
**- చూసి ఉన్నట్టు వ్యవ రిస్తున్న రెవెన్యూ అధికారులు**

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 1**

ఏజెన్సీ ప్రాంతమైన ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆలుబాక ఇసుక క్వారీ కోసం ఇసుకలో ఏకంగా కిలోమీటర్ల కొద్ది రహదారులు నిర్మించి. భారీ అక్రమాలకు పాల్పడుతూ యదేచ్చగా ఇసుక దోపిడీ చేస్తున్న సదురు రైజింగ్ కాంట్రాక్టర్ . చూసి చూడనట్టు మామూల మత్తులో మైనింగ్ శాఖ. పట్టించుకోని రెవెన్యూ అధికారులు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2 క్యూబిక్ ఇసుక తీయవలసి ఉండగా భారీ యంత్రాలతో యదేచ్చగా లోతట్టు ఇసుక తీసి భూగర్భ జలాలు దెబ్బతినేలా చేస్తున్న



రేసింగ్ కాంట్రాక్టర్ అదేవిధంగా ఇసుక లారీలకు పార్కింగ్ స్థలం కేటాయించకుండా రోడ్డుపైనే నిలుపుదల చేసి ఒక్కొక్క లారీకి సీరియల్ చార్జి 200 రూపాయలు జెసిబి ఛార్జి 200 రూపాయలు లోడింగ్ చార్జి 2500 రూపాయలు మొత్తం 2900 వందల రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారు.



లోడింగ్ చార్జి ఫ్రీ గానే కదా లారీ డ్రైవర్లు కాంట్రాక్టర్ ని నిలదీయగా. డబ్బులు ఇస్తేనే లోడింగ్ జరుగుతుంది లేకపోతే పక్కకి పెట్టండి అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని. సదురు రేసింగ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని లారీ డ్రైవర్లు సంబంధిత అధికారులకు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికల నామినేషన్ కార్యక్రమాన్ని అధికారులు అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలి

**- కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్**

**ఏన్కూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 02:**

మంగళవారం నాడు ఏనుకూరు మండలంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఎన్నికల నామినేషన్ కార్యక్రమాన్ని అధికారులు అత్యంత జాగ్రత్తగా, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలి అన్నారు.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులతో పాటు ఐదుగురు వ్యక్తులు మాత్రమే కేంద్రంలో అడుగుపెట్టేందుకు అనుమతించాలి. నామినేషన్ సమర్పణ సమయంలో సరైన ఫార మాట్లు, సంతకాలు, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లింపు వంటి అన్ని రకాల ఆధ్యాయా లను జాగ్రత్తగా నిర్వహించాలి.అధ్యక్షులు, ఇతర అధికారులు నామినేషన్ కేంద్రాల వద్ద సజాగ్రత్తగా ఏర్పాట్లు చేసుకుని, తప్పిదాలకు తావు లేకుండా అధిక పర్యవేక్షణ చేపట్టాలి. నామినేషన్ చివరి రోజున ఎక్కువ మంది వస్తే, ఆ సందర్భనలకు తగిన విధంగా నిర్వహణ సౌకర్యాలను అందించాలి. ఎక్కడైనా నియమాలు ఉల్లంఘించబడితే వెంటనే చర్యలు తీసుకోవటం ముఖ్యం. అభ్యర్థులు తమ ఎన్నికా వ్యయం, ప్రచారాలు ధృవీకరించాలి. నామినేషన్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా ర్యాలీలు, సభలు నిర్వహించకూడదు.ఎన్నికల అధికారుల ముఖ్య బాధ్యతల్లో పకడ్బందీగా నామినేషన్ స్వీకరణ, అభ్యర్థుల వృత్తి, ఆర్థిక స్థితి ధృవీకరణ,అభ్యర్థిత్వం పరీక్షను నిర్వహించడం వస్తుంది. వారు ప్రతి దశలో నియమిత విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రజా నమ్మకాన్ని నిలుపుకోవడం అవసరం. నామినేషన్ల తుది జాబితా పఠనం, పోటీతత్వ పరిస్థితులు పరిశీలన, సవరణలు చేయడం వంటి పూజ్యమైన పద్ధతులు తప్పకుండా చేయాలి




అని ఆయన అన్నారు.ఈ విధంగా అధికారులు నామినేషన్ కార్యక్రమాలను జాగ్రత్తగా నిర్వహించడం ద్వారా ఎన్నికలు పారదర్శకంగా, సజావుగా జరగడం సాధ్యమవుతుంది.ఈ సందర్భంగా కల్లూరు డీఎల్పీఓ విజయలక్ష్మి, ఎమ్ఆర్ఓ శేషగిరిరావు, ఎమ్పీఇఓ జీవీఎస్. నారాయణ, ఆర్.ఐ.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఇలా పోస్తున్నారు... అలా కూలుతుంది

-నాసిరకంగా డివైడర్ నిర్మాణ పనులు
-కాంట్రాక్టర్ నిర్లక్ష్యం...
- అధికారుల పర్యవేక్షణ లేకపోవడం
-కాంట్రాక్టర్ అంతా మా ఇష్టం
-ములకలపల్లి పట్టణం అభివృద్ధికి అరిష్టం పట్టిందా
-కర్బోవాలు మధ్యలో బోర్డులు ఏర్పాటు చేసి అతుకులు పోసిన చిత్రం
-స్థానిక ఇసుక వాడడం వల్లే
-ఏడాది నుంచి సాగుతున్న అభివృద్ధి పనులు
-పనులు పూర్తవక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వ్యాపారస్తులు, సామాన్య ప్రజానీకం

ములకలపల్లి డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక

రోడ్డు వెడల్పు నిర్మాణానికి శంకుస్థాపన చేసి సుమారు రెండేళ్లు పూర్తి అవుతుంది. పనులు మొదలు పెట్టిన ఒక అడుగు ముందుకు వేస్తే నాలుగు అడుగులు వెనక్కి అన్నట్లు గా సంవత్సరం పైగా సమయం తీసుకుని రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఇప్పుడు డివైడర్ పనులు మొదలు పెట్టగా ఆ పనులు నాసిరకం గా ఉన్నాయి. ములకలపల్లి మండల కేంద్రం లోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల నుండి



హెచ్ పి పెట్రోల్ బంకు వరకు రోడ్డు వెడల్పు కోసం రెండు సంవత్సరాల క్రితం 5.75 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. రోడ్డు నిర్మాణంతో పాటుగా డివైడర్ నిర్మాణం పనులను నాలుగు రోజుల క్రితం డివైడర్ నిర్మాణం పనులు మొదలు పెట్టారు. అయితే అట్టి నిర్మాణంలో డివైడర్ ఒక వైపు నిర్మాణం చేపట్టిన అప్పటికప్పుడే పెచ్చులు ఉండిపోతున్నాయని, మరుసటి రోజే పెచ్చులు ఉడుతూ సిమెంట్ రాలిపోతుందని దీంతో నిన్న పోస్తే రేపు కూలుతుంది అన్నట్లుగా మారింది. ఏండ్ల తరబడి రోడ్డు నిర్మాణ పనులు ఒక వైపు మరొక వైపు నిర్మిస్తున్న డివైడర్ నాసిరకం పనులు మరొక వైపు అన్నట్లు ప్రజల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ





లేకపోవడంతోనే కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేపడుతున్నాడని అధికారులు డివైడర్ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ నాణ్యమైన నిర్మాణం జరిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# పులి దాడి బాధితులకు ఊరట: నాలుగు రోజుల్లోనే నష్ట పరిహారం చెల్లింపు!

తెలంగాణ పత్రిక ప్రతినిధి జితేందర్ నవంబర్ 2:

జన్నారం/ఇందన్పల్లి ఫారెస్ట్ రేంజ్: అటవీ సమీప గ్రామాల ప్రజలు పులుల సంచారంపై భయాందోళన చెందుతున్న తరుణంలో, జన్నారం అటవీశాఖ అధికారులు వేగవంతమైన చర్యలతో బాధితులకు ఊరట కల్పించారు. ఇందన్పల్లి రేంజ్ పరిధిలో పులి దాడిలో ఆవును కోల్పోయిన రైతులకు కేవలం నాలుగు రోజుల్లోనే నష్ట పరిహారాన్ని మంజూరు చేశారు.

**వేగంగా స్పందించిన అటవీశాఖ**

ఇందన్పల్లి రేంజ్ (ఎన్) బీట్‌లో పులి దాడిలో మృతి చెందిన ఆవుకు సంబంధించిన నష్ట పరిహారాన్ని ఆవు యజమానులైన కుచాడి శ్రావణ్ రావు మరియు వారి తమ్ముడు సత్యం రావులకు మంజూరు చేశారు. ఎఫ్ ఆర్ ఓ ప్రొసీడింగ్స్ అందజేత: ఇందన్పల్లి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ( ఎఫ్ ఆర్ ఓ) లక్ష్మీనారాయణ స్వయంగా నష్ట పరిహారానికి సంబంధించిన ప్రొసీడింగ్‌లను యజమానులకు అందించారు. యజమానుల హర్షం: సంఘటన జరిగిన నాలుగు రోజుల్లోనే పరిహారం డబ్బులు తమ బ్యాంక్ ఖాతాలో జమ అయినట్లు యజమానులు నిర్ధారించారు. అటవీశాఖ అధికారులు తమకు త్వరగా న్యాయం చేశారని, ఆర్థికంగా ఆదుకున్నారని వారు సంతోషం వ్యక్తం చేశారు.




**అడవికి వెళ్లొద్దు: ఎఫ్ ఆర్ ఓ హెచ్చరిక**

ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భయపడవద్దని సూచించారు. "పులి సంచారం ఉన్న దృష్ట్యా, సమీప గ్రామ ప్రజలు అడవిలోకి ఒంటరిగా గానీ, ఇద్దరు మాత్రమే గానీ వెళ్లకూడదు. ముఖ్యంగా పశువుల కాపరులు అడవి అంచులకు కూడా వెళ్లొద్దు," అని ఆయన ప్రజలను హెచ్చరించారు.

**అక్రమ వేటకు కఠిన చర్యలు:**

అడవి జంతువులను వేటాడటం కోసం కరెంటు వైర్లు, ఉచ్చులు లేదా ఊర్లు (విషప్రయోగం) వంటివి ఏర్పాటు చేస్తే, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన గట్టిగా హెచ్చరించారు. పులి సంచారం గురించి ఏ చిన్న సమాచారం తెలిసినా వెంటనే అటవీశాఖ అధికారులకు అందించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు రవి, హన్మంతరావు, ఎఫ్బీఓలు శ్రీనివాస్, తన్వీర్ పాషా, హిటీకాస్ ప్రతినిధులు, మరియు బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంగారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ర్యాలీ

సంగారెడ్డి డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి



ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం సంగారెడ్డి లోని తారా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాల నుండి సాయిబాబా దేవాలయ కమాన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రవీణ మాట్లాడుతూ, ఎయిడ్స్ మమ్మరిని నిర్మూలించడంలో అవగాహన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీశ్వర్ మరియు రాని కూడా పాల్గొన్నారు. ఎయిడ్స్ ముంబై ని తరిమి కొట్టాలంటే విద్యార్థులే ముఖ్యులని ఆమె తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతి ఊళ్లో ప్రతి ఒక్కరికి ఎయిడ్స్ మామ్మరి అంటే ఎలా ఉంటుంది అనే విధంగా చెప్పి తన వంతు కృషి చేసుకోవాలని వారు తెలిపారు.

## శ్యామల విజయ్ కుమార్ నామినేషన్ దాఖలు

-బంజపల్లి గ్రామపంచాయతీ బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా

జుక్కల్పర్సి డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక)



నిజాంసాగర్ మండలం బంజపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ పదవికి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా శ్యామల విజయ్ కుమార్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. మండల సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన నామినేషన్ కార్యక్రమానికి గ్రామంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు హాజరై విజయ్ కుమార్‌కు తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దుర్గా రెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు శ్యామల విజయ్ కుమార్ అత్యుత్తమ అభ్యర్థి. ప్రజల ఆశీర్వాదాలతో ఆయన విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.

## ప్లాస్టిక్ వినియోగం మానేద్దాం

-లోటస్ పాండ్ విద్యార్థుల సందేశం.

హుజురాబాద్ డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక)




పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఒక ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. “ప్లాస్టిక్ వాడకాన్ని మానేద్దాం – పర్యావరణాన్ని కాపాడుకుందాం” అనే నినాదాలతో ఈ ర్యాలీ స్థానిక ప్రజల దృష్టిని ఆకర్షించింది.. విద్యార్థులు స్వచ్ఛ పర్యావరణం కోసం ప్లాస్టిక్ బ్యాగ్‌లకు బదులుగా పర్యావరణ హితమైన జూట్ బ్యాగులు, కాగిత సంచులు వాడాలని కోరుకున్నారు. ప్లాస్టిక్ వల్ల నేల, నీరు, వాయువులు కలుషితమవుతున్నాయి, జీవవైవిధ్యం నాశనమవుతోందని వారు పోస్టర్లు, ప్లకార్డుల ద్వారా సందేశాన్ని అందించారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ.. పినాకిల్ ప్లస్ అకాడమిక్ విద్యా బోధనలో భాగంగా చిన్న వయస్సులోనే విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించడం అత్యంత అవసరమని, ఈ కార్యక్రమం ద్వారా పట్టణంలో మంచి సందేశం వెళ్లిందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం ద్వారా జరిగే అనర్థాలు విద్యార్థులకు తెలుస్తాయని వారి కుటుంబంలో కూడా ప్లాస్టిక్ వాడటం వల్ల వచ్చే నష్టాలను కుటుంబం లో తెలియజేస్తూ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పినాకిల్ ప్లేస్ అకాడమీకి ఇంచార్జ్ పుల్లూరి రాజ్యలక్ష్మి, అజర్ పాషా, టి పి టి ఎల్ ఏ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వామపక్షాల బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా దొంతగాని అప్పారావు నామినేషన్ దాఖలు

కోదాడ : డిసెంబర్ 02 ( తెలంగాణ పత్రిక)



కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామపంచాయతీ ఎన్నికల్లో వామపక్షాల పార్టీ నుంచి దొంతగాని అప్పారావు మంగళవారం కాపుగల్లు నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా కాపుగల్లు గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి దొంతగాని అప్పారావు మాట్లాడుతూ.గ్రామప్రజలు గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు గ్రామంలో ఉన్న అనేక సమస్యలు మౌలిక సమస్యలు ఏర్పాటుకు నిరంతరం పాటుపడి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గంట శ్రీనివాసరావు,బాడిషా వెంకట్, జిల్లా బోసు బాబు, ఓర్సు గోపి , కటికాల సతీష్, గుండెబోయిన రామకృష్ణ, బిజెపి కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ, బిజెపి మునగాల మండల మాజీ అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, దేవరశెట్టి సత్యనారాయణ, గణేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కిరణ్, తోడేటి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గ, నాయకుల అక్రమ అరెస్ట్ ను, త్రీవరంగా ఖండించిన

-మాజీ మంత్రి,వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం ఆర్ సి డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక )



సీఎం,రేవంత్ రెడ్డి గూడెం పర్యటన నేపథ్యంలో ఆరు గ్యారంటీల అమలు కోసం ఎక్కడ ప్రశ్నిస్తారో అని బి ఆర్ ఎస్ నాయకులను కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేయడం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు పరాకాష్ట రేవంత్ రెడ్డి ని,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తమ హక్కుల సాధన కోసం,ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజలు ప్రశ్నిస్తే జీర్ణించుకోలేక పోతున్నారు ప్రశ్నించిన వారిపై కక్ష తో అక్రమ కేసులు పెట్టి లోపల వేస్తాం అన్న తీరుగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుంది. ఇది ప్రజాపాలన కాదు నిర్బంధపు నిరంకుశ పాలన ప్రజలు అన్ని ,గమనిస్తున్నారు.కాంగ్రెస్ సాగిస్తున్న ఈ నిర్బంధపు రాక్షస పాలనకు అంతం పలికే రోజు వస్తుంది. గృహ నిర్భంధం చేసిన, అరెస్టు చేసిన బి ఆర్ ఎస్, పార్టీ నాయకులను బేషరతుగా తక్షణమే విడుదల చేయాలి అని వనమా డిమాండ్ చేసారు

## నిర్బంధాలతో పాలన సాగించలేరు

- సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం పర్యటన సందర్భంగా
-బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టులు ఖండిస్తున్నా
-బిఆర్ఎస్,పార్టీ జిల్లా నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ
-బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ,భూపతి శ్రీనివాసరావు

కొత్తగూడెం ఆర్ సి డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల కేంద్రంలోని, ఆరు,గ్యారెంటీలు, అమలు చేయలేక, బిఆర్ఎస్, పార్టీ, నాయకులు ,ఎక్కడ,ప్రశ్నిస్తారని ముందస్తు, అరెస్టులను, చేస్తున్నారు, భూపతి ప్రజా పాలన అంటే ఇదేనా, ప్రతిపక్షాల గొంతు నొక్కడం మే నా దీన్ని మేము బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూపతి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , కొత్తగూడెం పర్యటన సందర్భంగా చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ, మరియు సిబ్బంది నన్ను అక్రమంగా అరెస్టు చేసినారు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల వాగ్దానాలను నెరవేర్చలేదని దాన్ని ఎక్కడ ప్రశ్నిస్తామని భయంతో కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను అక్రమ అరెస్టు చేస్తుందని దీని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాను అక్రమ అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరని తెలియజేస్తున్న.

## రాజారం గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి దాసరి పద్మ గెలుపు ఖాయం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి దీవెనలతో రాజారం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ అభ్యర్థిగా దాసరి పద్మ నామినేషనల్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలంటే అనునిత్యం తపించే పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి ఆశీస్సులతో రాజారం గ్రామపంచాయతీలో సర్పంచ్ గా పోటీ చేస్తున్నానని అందరికీ సుపరిచితురాలైన దాసరి పద్మ అత్త అత్తారిల్లు మెట్టినిల్లు ఒకటి కావడం ఆమె గెలుపు ఖాయంగా గ్రామ ప్రజలు భావిస్తున్నారు. దీనికి తోడు కందాళ ఉపేందర్ రెడ్డి ఆశీస్సులు ఉండటం రాజారం గ్రామంలో దాసరి పద్మ గెలుపు ఎవరి ఆపలేరని ప్రజలు భావిస్తున్నట్లు సమాచారం టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి గ్రామ ప్రజలు ఓట్లు వేయాలని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చేసిన సేవా కార్యక్రమాలను పేద ప్రజలకు ఆర్థిక సహాయకారాలను అందించిన ఉపేందర్రెడ్డి దీవెనలతో నేను పోటీ చేస్తున్నానని ఆమె రాజారం గ్రామ ప్రజల్ని వేడుకున్నారు. ప్రతి ఒక్కరు దీవించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ఆమె ప్రజలను కోరారు.

## ఇల్లంతకుంటలో సర్పంచ్ నామినేషన్లు దాఖలు





ఇల్లంతకుంట, డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో సర్పంచ్ పదవికి మంగళవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. కాసుపాక శంకర్, మామిడి రాజు తమ కులస్తులతో కలిసి డప్పు, సప్పులు మోగిస్తూ ర్యాలీగా వచ్చి గ్రామస్తులను కలిసి మద్దతు కోరారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలను సమర్పించారు.రెండు కులాల మధ్య బలమైన పోటీ నెలకొనడంతో ఈసారి హోరాహోరా పోటీ నెలకొననున్నట్లు గ్రామస్తులుఅభిప్రాయపడుతున్నారు. నామినేషన్ కేంద్రం వద్ద కులస్తులు, గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చిన నేపథ్యంలో ఎన్నికల సందడి నెలకొంది.

# గొర్గల్ గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా పట్టివేత

**జుక్కల్ ఆర్సి డిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక)**



నిజాంసాగర్ మండలం గొర్గల్ గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డున అక్రమంగా ఇసుకను ట్రాక్టర్లలో తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. ఇసుకతో కూడిన ట్రాక్టర్లను వడ్డేపల్లి గ్రామ పరిధిలో నిలువరించి, ఇద్దరినీ ట్రాక్టర్లతో కలిసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేశారు .ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ ఎవరైనా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కర్ల రాజేష్ చావుకు కారకులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**– ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ.**

**చిలుకూరు డిసెంబర్ 02: ( తెలంగాణ పత్రిక )**



మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మల్లేపంగు సూరిబాబు మాదిగ ఆధ్వర్యంలో, నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ, సూర్యాపేట జిల్లా జిల్లాలోని కోదాడ పట్టణం గాంధీనగర్ కు చెందిన దళిత మాదిగ కులానికి చెందిన కర్ల రాజేష్ ను సిఎంఆర్ఎఫ్ నిధుల ఓ కేసు విషయంలో గత నెల 4వ తేదీన అక్రమంగా అకారణంగా పోలీసులు అరెస్ట్ చేసి కర్ల రాజేష్ ని ఇల్లీగల్ కస్టడీ లోకి తీసుకొని గత నెల నాలుగు తారీకు నుండి ఎనిమిదో తారీకు వరకు పోలీస్ లు చిలుకూరు పోలీస్ స్టేషన్ కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్కు తిప్పుతూ హింసించి చిత్రహింసలు పెట్టి ఎనిమిదో తారీఖున కర్ల రాజేష్ పైన దరఖాస్తు తీసుకొని ఆ కేసులో ఏ ఫోర్ గా ఉన్న కర్ల రాజేష్ ను చిత్రహింసలు పెట్టి చిలుకూరు ఎస్సై పోలీసులు కోదాడ రూరల్ సిఐ పోలీసులు చిత్రహింసలు పెట్టి మనోవేదన గురి చేసి తన చావుకు కారణమైన పోలీసులు వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి ని కోదాడ రూరల్ సిఐ ప్రతాప లింగం నీ వెంటనే సర్వీస్ నుండి రిమూవ్ చేయాలని ఎమ్మార్పీఎస్ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల డిసెంబర్ 10న చలో కోదాడ ను కర్ల రాజేష్ సంతాప సభను వేలాది మందితో ర్యాలీ నిర్వహించడం జరుగుతుంద ని ఆ ర్యాలీ సభకు ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారు, ఆ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మేరిగా రామారావు, మల్లేపంగు ఉపేందర్, కందుకూరి కృష్ణ మూర్తి, జిల్లా శ్రీను, మల్లేపంగు అశోక్, కందుకూరి లచయ్య, ముదిగొండ రాంబాబు, అమరారపు యల్లయ్య, నందిగామ తిరపయ్య, సిద్దెల రాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా బొమ్మకంటి కల్పన నామినేషన్

**– నామినేషన్ కి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**
**– సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి**

**మాడుగులపల్లి/నల్గొండ/డిసెంబర్ 2(తెలంగాణ పత్రిక):-**



మాడుగుల పల్లి మండలం ఆగామోత్కూర్ గ్రామపంచాయతీ క్లస్టర్లు పరిధిలో బొమ్మకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ బొమ్మ కంటి కల్పన భర్త కిరణ్ మంగళవారం రోజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పద్మావతి కి నామినేషన్ పత్రాలను సమర్పించారు. నామినేషన్లు వేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చారు. అనంతరం అభ్యర్థి కల్పన మాట్లాడుతూ నా మీద ఎంతో నమ్మకంతో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మకల్ కాంగ్రెస్ గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పంచాయతీ ని మరింత అభివృద్ధి చేసేందుకు నాకు టిక్కెట్ ఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందని. నాకు టికెట్ వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎప్పటికీ నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానని అండగా ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి పథకాలే నన్ను కానీ వార్డు మెంబర్లను గెలిపిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మ కంటి కిరణ్, కాతోజు సతీష్ చారి, మిన్నారెడ్డి, రాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రవీణు, నాగ చారి, వెంకన్న, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏళ్ల విద్యార్థి తయారు చేసిన ‘AI టీచర్’ దేశాన్ని ఆశ్చర్యపరిచింది

**-చిన్న పాఠశాల, పరిమిత వనరులు పెద్ద ఆవిష్కరణ ఎలా పుట్టిందో తెలుసా?**
**-పిల్లలకు స్వేచ్ఛ, ప్రోత్సాహం, AI పరిచయం ఇస్తే వారి భవిష్యత్తు ఎలా మారుతుందో ఇదే ఉదాహరణ**
**-విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి ఇన్నోవేషన్‌కి మార్గం సృష్టిస్తే మన పిల్లలు ఎక్కడికి చేరుకుంటారో ఊహించండి!**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక**

ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌కు చెందిన 17 ఏళ్ల ఆదిత్య కుమార్, కేవలం ?25,000 పెట్టుబడి, స్క్రాప్ మెటీరియల్, ఇంటర్నెట్‌లో చూసిన వీడియోలు,AI, టూల్స్‌తో ‘సోఫీ’ అనే రోబోట్ టీచర్‌ను రూపొందించాడు అన్న వార్త దేశవ్యాప్తంగా సంచలనమైంది. ఇది కేవలం ఒక యంత్రం తయారీ కాదుబీ ఇది మన విద్యా వ్యవస్థకు, కుటుంబాలకు, పాఠశాలలకు ఒక బలమైన సందేశంయిపిల్లలకు అవకాశం ఇస్తే, వనరులు ఎంత తక్కువ ఉన్నా వారు అద్భుతాలు సృష్టించగలరు. ఒక సాధారణ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి చేసిన ఈ ఆవిష్కరణ అందరికీ ఒక ప్రశ్న వేస్తోందిజిజ్ఞాస, స్వయంగా నేర్చుకునే ధైర్యం, ప్రశ్నించే అలవాటు ఉంటే

**పిల్లల సామర్థ్యం ఎంత గొప్పదో మనం తప్పుగా అంచనా వేస్తున్నామేమో? ఆదిత్య కథలో ఈ స్పష్టమైన నిజం దాగుంది.**

ఈ రోబోట్ తయారీలో ఆదిత్యకు ఎలాంటి ప్రత్యేక శిక్షణ లేదు. రోబోటిక్స్, AI, ఎలక్ట్రానిక్స్ఈ విషయాలన్నీ అతను యూట్యూబ్ చూసి, ఆన్‌లైన్ టూల్స్ ఉపయోగించి నేర్చుకున్నాడు. ఆత్మవిశ్వాసం, నేర్చుకోవాలనే పట్టుదల, తప్పులు చేసినా మళ్లీ ప్రయత్నించాలనే ధైర్యంఇవి అతని పెద్ద పెట్టుబడులు. ఈ ప్రయాణం మనకు ఒక గొప్ప నిజాన్ని తెలియజేస్తోంది: సెల్ఫ్-లెర్నింగ్ అనేది 21వ శతాబ్దపు అత్యంత శక్తివంతమైన నైపుణ్యం పిల్లలకు కేవలం పుస్తకాల జ్ఞానం మాత్రమే కాదు, ఆలోచించే స్వేచ్ఛ కూడా అవసరం ఆదిత్య వంటి పిల్లలు మన సమాజంలో ఎంతో మంది ఉన్నారు. వారి కళ్ళలో కలలు ఉన్నాయి, వారి చేతుల్లో ప్రతిభ ఉంది. అవసరమయ్యేది ఒక్కట పరిసరాలు వారిని ఆపకూడదు. మన విద్యార్థులు ఏదైనా ప్రశ్నిస్తే, “అది నీకు అవసరం లేదు” అనకుండా, “చూడి తెలుసుకో” అని చెప్పితే, చిన్న చిన్న ప్రాజెక్టులు తయారు చేసేందుకు ప్రోత్సహిస్తే, వారి నేర్చుకునే దిశ పూర్తిగా మారిపోతుంది ఇక్కడ తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకం. పిల్లలు ఏదైనా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తే సహాయం చేయాలి. ఒక చిన్న మొబైల్, పాత ల్యాప్‌టాప్, కొన్ని ప్రాథమిక సాధనాలు ఇవి చాలాసార్లు కోచింగ్ సెంటర్ల కన్నా ఎక్కువ ప్రభావం చూపుతాయి. మనం ఎప్పుడూ పిల్లల మార్కుల గురించి మాత్రమే మాట్లాడతాం. కానీ పిల్లల భవిష్యత్తు మార్కుల మీద కాదుబీ వారి ఆసక్తి, ఆలోచనా శక్తి, సమస్య పరిష్కరించే సామర్థ్యం మీద ఆధారపడి ఉంటుంది. తల్లిదండ్రులు ప్రోత్సాహం అనే బలం ఇస్తే పిల్లలు పెద్ద పెద్ద పర్వతాల్లాంటి సమస్యలను కూడా దాటగలరు. పిల్లలు ఏదైనా ప్రయత్నిస్తే విఫలమైతే నవ్వకుండా, “మళ్లీ ప్రయత్నించు” అని చెప్తే, ఆ మాటే వారికి జీవితాంతం దారి చూపే దీపంలా మారుతుంది. ఉపాధ్యాయులు కూడా ఈ కొత్త నేర్చుకునే ప్రపంచంలో కీలక పాత్ర పోషించాలి. తరగతులు కేవలం పాఠ్యబోధనకు పరిమితం కాకూడదు. విద్యార్థులు పరిశోధన చేయడానికి, ప్రశ్నలు అడగడానికి, చిన్న ప్రాజెక్టులు రూపొందించడానికి ప్రోత్సహించే వాతావరణం పాఠశాలలో ఉండాలి. పిల్లలు చేతులతో నేర్చుకున్నది బాగా గుర్తుంచు కుంటారు. పాఠశాలలో చిన్న ఇన్నోవేషన్ కార్నర్స్, రోబోటిక్స్ క్లబ్బులు, AI, ల్యాబ్స్ ఉండటం వారికి కొత్త ప్రపంచాన్ని చూపిస్తుంది. AI, ని తరగతి గదిలో భాగస్వామిగా ఉపయోగించాలి. AI, అంటే భయం కాదుబీ అది పిల్లల చదువును బలపరచే స్నేహితుడు. సందేహాలు వెంటనే క్లియర్ చేయడంలో, కొత్త విషయాలు నేర్చుకోవడంలో, సృజనాత్మక ఆలోచనలు రాబట్టడంలో AI, ప్రభావవంతమైన సాధనం. ఒక చిన్న పాఠశాలలో చదివే విద్యార్థి కూడా ఈ



టెక్నాలజీని ఉపయోగించి రోబోట్ టీచర్ తయారు చేయడమే దీని సాక్ష్యం ఆదిత్య కథ మనకు ఒక పెద్ద సందేశం ఇస్తోంది:

**భవిష్యత్తు మార్కులది కాదు భవిష్యత్తు ఆలోచించే పిల్లలది.**

మన దేశంలో ఇలాంటి ఆవిష్కరణలు ప్రోత్సహిస్తే, గ్రామాల్లోనూ, పట్టణాల్లోనూ, చిన్న పాఠశాలల్లోనూ ఇలాంటి ప్రతిభ ప్రతి రోజూ పుడుతుంది. ప్రపంచాన్ని మార్చే సాంకేతిక ఆవిష్కరణలు కేవలం పెద్ద నగరాల్లోనే కాదు, చిన్న చిన్న పల్లెల్లో కూడా పుట్టొచ్చు. పిల్లలు ఏదైనా కొత్తగా చేయాలనుకుంటే ఆపకుండా చూడటం, వారి కళ్ళల్లో కలను చూసే చూపుతో ప్రోత్సహించడ ఇవి మనందరి బాధ్యత. సమాజం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి పిల్లల కరయిసిటీ ని గౌరవిస్తే, మన దేశం ఇన్నోవేషన్‌లో ప్రపంచాన్ని నడిపే దేశంగా మారడం దూర స్వప్నం కాదు చివరికి, ఆదిత్య చేసిన ‘సోఫీ’ రోబోట్ కేవలం ఒక యంత్రం కాదుఇది మన పిల్లల సామర్థ్యానికి అద్దం పట్టిన నిజం. వారికి అవకాశమిస్తే, నమ్మకం ఇస్తే,AI, వంటి సాధనాలను పరిచయం చేస్తే, వారు ప్రపంచ స్థాయిలో నిలబడే అద్భుతాలు సృష్టించగలరు. మనం చేయాల్సింది ఒక్కటేపిల్లలు ఆలోచించేలా చేయడం, అన్వేషించేలా చేయడం, సృష్టించేలా చేయడం. అప్పుడు ప్రతి పాఠశాల నుంచి, ప్రతి ఇంటి నుంచి, మరెన్నో ఆదిత్యలు వెలువడతారు.

# ప్రజల కోసం పనిచేస్తాం గ్రామ పంచాయతీ ఎన్నికల పోరు

**-ఎవరు ఒక్కరు తగ్గిన ఆ పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం.. కానీ..**

**తెలంగాణ పత్రిక ఆందోల్ నియోజకవర్గం డిసెంబర్ 2.**

గ్రామపంచాయతీ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది. ఏ పంచాయతీలో చూసిన కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరి నుండి నలుగురు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేస్తున్న పరిస్థితి నెలకొంది. మంగళవారం నామినేషన్ లో రెండో దశ చివరిరోజు కావడంతో సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గం పరిధిలోని పుల్కల్ మండలం పెద్దారెడ్డి పేట గ్రామపంచాయతీ పోరులో ప్రతిపక్షాలు పలు పార్టీల అభ్యర్థులు ఎవరు బరిలో లేరు.. కేవలం ఇద్దరూ అభ్యర్థులు మాత్రమే నామినేషన్ పత్రాలు ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఆ ఇద్దరు అభ్యర్థులు కూడా కాంగ్రెస్ పార్టీ నుండి దాఖలు చేయడం సవాల్ గా మారిందని చెప్పవచ్చు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి కోరిన కేంద్ర ప్రభుత్వం,న్యాయస్థానాలు నిరాకరించాయి. ఎట్టకేలకు గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని న్యాయస్థానాలు తీర్పునివ్వడంతో పంచాయతీ పోరు మొదలైంది. దీంతో పెద్దారెడ్డి పేట గ్రామపంచాయతీ మహిళ అభ్యర్థికి రిజర్వ్ అయింది. దీంతో సర్పంచ్ పోటీకి కాంగ్రెస్ పార్టీ నుండి ఇద్దరు అభ్యర్థులు బీసీ వర్గం నుండి కుమ్మరి అనుసూజ, ఎస్సీ వర్గం నుండి గత ఐదేళ్ల క్రితం ఉప సర్పంచ్గా గెలుపొందిన అంజయ్య లు నామినేషన్లు వేశారు. వీరికి ఎవరు పోటీలో లేకపోవడం చెప్పుకోదగ్గ విషయం.. కానీ ఇక్కడ ఎన్నికల్లో సర్పంచ్ పదవి విలువలను తెలిసే విధంగా తగ్గేదే లేదంటూ ఎవరికి వారే ధీమా వ్యక్తం చేస్తున్నారు.నామినేషన్లు వేశారు.ఈ సందర్భంగా కుమ్మరి అనుసూజ మాట్లాడుతూ.. ప్రజా సేవ కోసమే డిఫెన్స్ లో పనిచేసే నా భర్త పదవికి రాజీనామా చేసి ఒక సంవత్సరం పాటుగా గ్రామ ప్రజల కోసం సేవ చేయడం.. గ్రామంలో సంవత్సరం పాటు సర్పంచులు పదవిలో లేకపోయినా తమ వంతు సహాయంగా సేవ చేస్తూ వచ్చాం , ప్రజల్లో మాకు మంచి గుర్తింపు ఉంది అన్నారు. గ్రామపంచాయతీ పోరిలో ఇద్దరం కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్నాం.. ప్రజలే ఎన్నికల్లో మాకు మంచి తీర్పునిస్తారని నమ్మకం మాకు ఉందని ఆమె ఈ సందర్భంగా ఓటర్ మహాశయుల తీర్పుకు కట్టుబడి ఉంటామని, నన్ను సర్పంచ్ గా గెలిపిస్తే అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు. సతీమణి తో పాటు ఆమె భర్త మాజీ డిఫెన్స్ ఉద్యోగి లింగం మాట్లాడారు. ప్రజాసేవ కోసం ప్రభుత్వ ఉద్యోగం



సైతం వదులుకొని గత ఆరేళ్లుగా ప్రజాసేవకు అంకితమయ్యామన్నారు. గత సంవత్సరం నుండి గ్రామంలో ఎన్నో పనులు చేసుకొచ్చామని ఆయన అన్నారు. ఈసారి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇక్కడి స్థానం మహిళకు రిజర్వేషన్ కావడంతో నా భార్య అనసూజ పోటీలో ఉందని ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు మమ్మల్ని గుర్తించి మాకు ఓటు వేస్తారనే నమ్మకం గట్టిగా ఉందని ఆయన చెప్పుకొచ్చారు. మరోవైపు గ్రామంలో ఎవరి నోటా చూసినా లింగం భార్య అనసూజ వైపు మొగ్గు చూపుతున్నట్లు గ్రామ ప్రజల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయని చెప్పుకోవచ్చు.? మరి 14వ తేదీ రోజు జరిగే ఎన్నికల ఫలితాల్లో ఎవరు ఈ పీఠం ఎక్కుతారు అనేది వేచి చూడాల్సిందే.!

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు

**ఓదెల డిసెంబర్ 02(తెలంగాణ పత్రిక)**

ఓదెల మండలంలోని పోత్కపల్లి జిల్లా పరిషత్. పాఠశాల విద్యార్థినుల రాష్ట్ర స్థాయి ప్రవేశం రావడం పాఠశాలకే గర్వకారణం అని ప్రధానోపాధ్యాయులు సాంబయ్య అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ నల్గొండలో జరుగుతున్న తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలోని రాష్ట్ర స్థాయి జూనియర్ కబడ్డీ పోటీలలో పోత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అల్ల శరణ్య రెడ్డి, వేల్పుల స్వాతి పాల్గొనడం స్థానికంగా ఆనందాన్ని నింపింది. క్రమశిక్షణ, కృషి, కఠినమైన సాధనతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన ఈ విద్యార్థినులు పాఠశాల తరపున అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. అని అన్నారు పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా స్థాయికి చేరే దశల్లో తమ ఆటతీరు, చురుకుదనం, సమన్వయంతో అందరి దృష్టిని ఆకర్షించిన శరణ్య, స్వాతిలు ఇప్పుడు రాష్ట్రస్థాయిలోనూ అదే తపన, పోటీతత్వాన్ని చాటుతున్నారు. కోర్టులో చురుకైన కదలికలు, ప్రత్యర్థి కదలికలపై పరిశీలన, జట్టు సభ్యులతో సమన్వయం వంటి అంశాల్లో వీరి ప్రదర్శన ప్రశంసనీయం. అని అన్నారు విద్యార్థినుల రాష్ట్రస్థాయి సాధనలో పిడి వేల్పుల హరికృష్ణ కీలక భూమిక పోషిస్తున్నారని హరికృష్ణకు ప్రత్యేక అభినందనలని అని అన్నారు విద్యార్థినులు రాష్ట్రస్థాయికి చేరడంలో పిడి వేల్పుల హరికృష్ణ కృషి ప్రత్యేకంగా నిలుస్తుంది. విద్యార్థుల్లో క్రీడాపై ఆసక్తి పెంచుతూ, ప్రతిరోజూ సాధనకు ప్రోత్సహించడం, అవసరమైన సూచనలు ఇవ్వడం, మ్యాచ్‌లలో ధైర్యం నింపడం వంటి అంశాల్లో ఆయన చూపిన పట్టుదల ఈ విజయానికి ఎంతో మద్దతు అందించింది. కబడ్డీ ఆటలో బాలికలు రాణించాలి అనే లక్ష్యంతో హరికృష్ణ వేసిన పునాది, మార్గదర్శకత్వం విద్యార్థినులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచి రాష్ట్రస్థాయి వరకు తీసుకెళ్లిందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు. అని అన్నారు విద్యార్థులు ఎదుర్కొనే చిన్నా పెద్దా సమస్యలను పరిష్కరించడం, క్రీడాసామగ్రి, సమయానుసారమైన శిక్షణలపై దృష్టిపెట్టడం ద్వారా ఆయన చూపిన నిబద్ధత పాఠశాల క్రీడా ప్రగతికి ఒక పెద్ద బలంగా నిలిచింది. హరికృష్ణ శ్రమతోనే శరణ్య, స్వాతిలు ఉన్నత స్థాయి పోటీలకు ధైర్యంగా వెళ్లే అవకాశం లభించిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయుల, గ్రామస్తుల స్పందనలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, “మా విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో పోటీపడటం పాఠశాలకు గర్వకారణం. ఇందులో శిక్షణాధికారుల కృషితో పాటు పిడి వేల్పుల హరికృష్ణ ప్రోత్సాహం కూడా ముఖ్యపాత్ర పోషించింది” అని తెలిపారు. శారీరక శిక్షణాధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థినుల కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ మెరుగైన ఫలితాలు




సాధిస్తారనే నమ్మకం వ్యక్తం చేశారు. కబడ్డీ వంటి సంప్రదాయ భారతీయ ఆటలో బాలికలు రాష్ట్రస్థాయికి రావడం గ్రామస్తులకు గర్వకారణం. కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, యువత పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలుపుతూ, పోటీల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నారు. ఇతర విద్యార్థులకు ఆదర్శం గ్రామ పాఠశాలలో సదుపాయాలు పరిమితంగానే ఉన్నప్పటికీ, విద్యార్థినుల కఠిన సాధన, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, ముఖ్యంగా హరికృష్ణ నిరంతర పర్యవేక్షణతో ఈ ఫలితాలు సాధ్యమయ్యాయి. శరణ్య, స్వాతిల విజయాలు ఇతర విద్యార్థుల్లో క్రీడాపై ఆసక్తిని పెంచుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

తెలంగాణ పత్రిక



# సంక్షిప్త భగవద్గీత పుస్తకాల వితరణ

నర్సంపేట డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక



నర్సంపేట మదర్స్ ల్యాండ్ హై స్కూల్, డపో డీల్ స్కూల్ ఆవరణలో గీతా జయంతి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో సంక్షిప్త భగవద్గీత పుస్తకాలు విటి బాధ్యులు గొట్టెపర్తి. త్రివేణి రాజేందర్ వితరణ చేశారు, ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు కృష్ణరావు, కార్యదర్శి రంగనాథ స్వామి, కారస్పాండెంట్స్ చింతల నరేందర్, పాశికంటి.నవిత రమేష్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు, ఈ సందర్భంగా కార్యదర్శి రంగనాధ స్వామి మాట్లాడుతు వచ్చే డిసెంబర్ 4 2026 న భగవద్గీత పై 6,7,8,9,10 తరగతులకు జూనియర్, సీనియర్ విభాగాల క్విజ్ పోటీలు నిర్వహిస్తామని తెలిపారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలంటూ టీయూడబ్ల్యూజే ధర్నా కరపత్రాల ఆవిష్కరణ

-మహాధర్నాను విజయవంతం చేయండి-మారుపాక అనిల్ కుమార్

ఇల్లంతకుంట,డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక



జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహా ధర్నా కరపత్రాలను రాష్ట్ర అధ్యక్షుడు వీరాహత్ అలీ,జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ ల పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు మారుపాక అనిల్ కుమార్ మండల ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకుకొత్తగా అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని ఆరోగ్య భీమా పథకాన్ని పునరుద్ధరించాలని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని.వృత్తి కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.డిసెంబర్ 3న హైదరాబాద్ మసాబ్ ట్యాంక్‌లోని రాష్ట్ర సమాచార కమిషనర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు జరగనున్న మహా ధర్నాకు రాష్ట్ర, జాతీయ, జిల్లా, మండల నాయకులు తోడ్పడాలని, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రాకం సుమన్, ఏనుగుల మహేందర్, కొయ్యడ రాజయ్య, కముటం పర్శరాం, కందారం ఆంజనేయులు, గుండ రవిందర్, బండారి శ్రీనివాస్,కాసుపాక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# 20ఏళ్ల యువతి ఆత్మహత్య, అనాధగా మారిన చిన్నారి:

-వీణ= ఫౌండేషన్ బాధ్యతతో అంత్యక్రియలు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక



బీరంగూడ 20 ఏళ్ల బసుధ భుయాన్ ఆత్మహత్యకు పాల్పడింది. 18ఏళ్లకే ప్రేమ వివాహం చేసుకున్న బసుధ, 19ఏళ్లకే ఒక చిన్న బాబును జన్మించింది. భర్త మద్యం సేవించి భార్య-బాబును వేధించడంతో ఇంటిని వదిలి వెళ్లిన కారణంగా, చిన్నారి సౌరవ్ ఇప్పుడు అనాధగా మారాడు. MDR ఫౌండేషన్ బాధ్యతగా బసుధ భుయాన్ అంత్యక్రియలను నిర్వహించింది. వారి కుటుంబంలో సమస్యల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని భావిస్తూ, ఫౌండేషన్ జశోధ అనే మరో యువతికి సరైన అవగాహన, జాగ్రత్తలు కల్పించింది. సమాజంలో ప్రేమపెళ్లిళ్లు, కుటుంబ సమస్యలు, మద్యం ప్రభావం వంటి అంశాలు చిన్నారుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఈ ఘటన గుర్తు చేస్తోంది. MDR ఫౌండేషన్ సమాజంలో చైతన్యాన్ని పెంపొందించడానికి మరియు బాధితులకు సహాయం అందించడానికి నిరంతరం కృషి చేస్తోంది.

# సంగారెడ్డి ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ

సంగారెడ్డి డిసెంబర్ 02(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.......



సంగారెడ్డి పట్టణంలోని ఏపీహెచ్బి ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువు తీరుతెనులను అడిగి తెలుసుకున్నారు. బోధన సామర్థ్యాలను మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు విద్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఉపాధ్యాయులు రెగ్యులర్గా వచ్చి అటెండెన్సు తప్పనిసరి అవసరమని విద్యార్థులకు సరైన బోధన చేపట్టాలని తనిఖీలలో ఆయన తెలపడం జరిగినది. విద్యార్థులందరూ మంచి మాటలతో పాస్ అయ్యేలా చూడాలని లేదంటే పాఠశాలలు పలు అంశాలపై విద్యార్థులకు బోధన ఎలా చేయాలని దానిపై అవగాహన సదస్సులు పెట్టి మరియు ఉపాధ్యాయులను పంపించామని ఆయన తెలపడం జరిగినది. అందువలన తప్పకుండా విద్యాబోధన సరిగా చేపట్టకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు.

# స్కాంలకు బ్రాండ్ అంబాసిడర్ కాంగ్రెస్ పార్టీ

-దేశాన్ని దోచుకుంది కాంగ్రెస్ పార్టీ, యూపిఏ ప్రభుత్వం
-50 ఏండ్ల అధికారంలో వేల కోట్ల స్కాంలు చేసింది యూపిఏ ప్రభుత్వం
-పట్టణంలో అర్బన్ తహశీల్దార్ కార్యాలయం మంజూరు చేయాలి.
-క్రీడాకారుల చిరకాల కోరిక మినీ స్టేడియాన్ని అభివృద్ధి చేయాలి.
-హుస్నాబాద్ మోడల్ టౌన్ మాస్టర్ ప్లాన్ రూపొందించి, అభివృద్ధి కోసం 500 కోట్ల నిధులు మంజూరు చేయాలి

హుస్నాబాద్ తెలంగాణ పత్రిక.02



ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్కాంలకు బ్రాండ్ అంబాసిడర్ అని దేశాన్ని దోచుకుని, లూటీ చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ గారు భారత ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోదీ గారిపై అవకాలు చవకావలు పేల్చి, విమర్శలు చేయడం హాస్య స్పందమని, నేషనల్ హేరాలడ్, 2 జీ స్పేక్రటం, కోల్ స్కాం, కామన్ వెల్త్ గేమ్స్ స్కాం, ఆగస్టావేస్టాండ్ స్కాం, ఆదర్శ్ హౌసింగ్ స్కాం, బోఫోర్స్ స్కాం ఇలా అనేక స్కాంలకు పెట్టింది పేరులా కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడి, దేశ ఆర్థికాభివృద్ధిని చెల్లాచేదురుగా మార్చి, నాశనం చేసిందని విమర్శించారు. భారత ప్రధానమంత్రి గౌ శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో 12 ఏండ్లుగా అవినీతి రహిత పాలన అందిస్తూ, దేశ ప్రజల మన్ననలు పొంది, మూడవసారి కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. హుస్నాబాద్ ప్రాంత ప్రజల పట్ల మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి చిత్త శుద్ధి ఉంటే హుస్నాబాద్ పట్టణ అభివృద్ధి హుస్నాబాద్ మోడల్ టౌన్ గా మార్చడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించి, అభివృద్ధి కోసం 500 కోట్ల నిధులు మంజూరు చేయాలని, హుస్నాబాద్ పట్టణంలో సబ్ కోర్టు మంజూరు చేయాలని, పట్టణ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా అర్బన్ తహశీల్దార్ కార్యాలయం పట్టణంలో ఏర్పాటు చేసే విధంగా, పోలీసు స్టేషన్ నూతన భవనం నిర్మాణానికి నిధుల మంజూరు కోరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే హామీ ఇప్పించాలని, మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని డిమాండ్ చేస్తున్నాం. హుస్నాబాద్ పట్టణంలో మినీ స్టేడియంలో క్రీడాకారులు క్రీడలు ఆడుకోవడానికి సరైన సౌకర్యాలు, సక్రమంగా మైదానం లేదని, జాతీయ స్థాయి పోటీలకు అనుగుణంగా మినీ స్టేడియం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. 2 సంవత్సరాల గడిచిన సందర్భంగా కాంగ్రెస్ ప్రజాపాలన దినోత్సవాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందని, ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి, అమలు చేయకుండా, తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఇవి ప్రజా పాలన ఉత్సవాలు కాదని, మోసపూరిత ఉత్సవాలు అని, వ్యాఖ్యానించారు. ఈ విలేకరుల సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, బొనగిరి రవి, వరియోగుల అనంతస్వామి,పోలోజు రవీందర్, వెల్దండి సంతోష్,మహిళా మోర్చా నాయకురాలు లకవత్ శారద, పట్టణ ప్రధాన కార్యదర్శి పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి వడ్డేపల్లి లక్ష్మయ్య, శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, నాయకులు బోనగిరి రాజేష్, బీసా శ్రీకాంత్, నగేష్, నాయకులు పాల్గొన్నారు.

# 5న జరిగే సీఎం సభ స్థలాన్ని పరిశీలించిన

-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
-ఎస్పీ సన్ ప్రిత్ సింగ్
-డీసీపీ అంకిత్ కుమార్

నర్సంపేట డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక





నర్సంపేట పట్టణంలో ఈనెల 5న జరిగే సుమారు 1,000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు శంకుస్థాపనలు చేయుటకు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హెలిక్యాప్టర్ ల్యాండింగ్, భారీ బహిరంగ సభ స్థలాలను నేడు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, డీసీపీ అంకిత్ కుమార్ కలిసి పరిశీలించిన నర్సంపేట శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ..కార్యక్రమంలో ఏసీపీ పున్నం రవీందర్ రెడ్డి, ఎస్.బి ఏసీపీ జితేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, డాక్టర్ పులి అనిల్, నర్సంపేట పిఎసిఎస్ చైర్మన్ బొబ్బల రమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఓర్సు అంజలీ, గంధం నరేష్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, పబ్బతి సతీష్ రెడ్డి, పోతారబోయిన చంద్రమౌళి, బాణాల శ్రీనివాస్, మేరుగు కిరణ్, గద్ద అఖిల్, తదితరులు పాల్గొన్నారు..

# వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలి

-హాస్టల్ యజమానులు మెరుగైన భద్రత కోసం పార్కింగ్ ప్రాంగణంలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చూసుకోవాలి..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, డిసెంబర్ 02,(తెలంగాణ పత్రిక)






రెగ్యులర్ ఎన్ఫోర్స్‌మెంట్ లో భాగంగా, మాదాపూర్ పోలీసులు వైఎస్ఆర్ విగ్రహం, 100 అడుగుల రోడ్డు, మాదాపూర్ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు అక్కడే ఒక బైక్ దొంగను పట్టుకున్నారు. అనంతరం సదరు దొంగను విచారణ జరిపి( రూ. 5,50,000) ఐదు లక్షలు విలువ చేసే పదమూడు (13) ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 5,50,000. నిందితునీ వివరాలు : పేరు : ముద్దమాన్ కురమయ్య తండ్రి పేరు : రాములు, వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి : మేసన్ (మేస్త్రి), నివాస స్థలం : తెల్కపల్లె గ్రామం, నాగర్‌కర్నూల్ జిల్లా. హ్యాండిల్స్‌కు తాళం వేయని బైక్‌లను నిందితుడు లక్ష్యంగా చేసుకుని. ఇంకా, తాళం వేయని వాహనాల విషయంలో, అతను వాటిని కాలినడకన కొంత దూరం నెట్టుకుంటూ వెళ్లి, ఆపై తన వద్ద ఉన్న డూప్లికేట్ తాళం చెవిని ఉపయోగించి వాహనాన్ని స్టార్ట్ చేస్తాడు. అదనంగా,నిందితుడు వృత్తిరీత్యా తాపీ మేస్త్రీ మరియు మద్యం సేవించడం అలవాటు చేసుకున్నాడు తన విలాసవంతమైన జీవనశైలిని కొనసాగించడానికి, అతను బైక్ దొంగతనాలకు పాల్పడుతున్నాడని మాదాపూర్ జోన్ డిసిపి, వివరించారు. ప్రజలు తమ దివ్య చక్ర వాహనాల పట్ల జాగ్రత్త వహించాలని,జాగ్రత్తలను సూచించారు

:ఏదైనా అత్యవసర కాల్‌లో 100కి డయల్ చేయండి

వాహనాలను నిర్దేశించిన పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే పార్క్ చేయాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలకు తాళాలు వదలకండి. హాస్టల్ యజమానులు మెరుగైన భద్రత కోసం పార్కింగ్ ప్రాంగణంలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే ఈ కేసుకు సంబంధించి పనిచేసిన పోలీస్ సిబ్బంది, కమీషనర్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్ పర్యవేక్షణలో మరియు డీసీపీ, మాదాపూర్ జోన్ మరియు అదనపు డి ఐ ఆధ్వర్యంలో. మాదాపూర్ జోన్ డిసిపి, ఎస్‌హెచ్ఓ మాదాపూర్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, మరియు డిఎస్ఐ మరియు క్రైమ్ సిబ్బంది నిందితులను పట్టుకోవడంలో మంచి టీమ్‌వర్క్ చేయడం అభినందనీయం మరియు వారికి తగిన రివార్డ్ ఉంటుంది అంటూ అభినందించారు. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సైబరాబాద్ డివిజన్..

## అకాడమిక్ ప్యానెల్ బృందాల పాఠశాలల పరిశీలన పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

-నెల రోజులలో బోధన పద్ధతుల్లో మార్పు కనిపించాలి.
-బోధన పట్ల ఆసక్తి లేకపోతే సెలవు పై వెళ్ళాలి

పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 02 ( తెలంగాణ పత్రిక )





ప్రభుత్వ పాఠశాలలో నెల రోజులలో బోధన పద్ధతులలో మార్పు కనిపించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఅకాడమిక్ ప్యానెల్ బృందాల పాఠశాలల పరిశీలన పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అభ్యాసన పద్ధతులను మెరుగు పరిచేందుకు పెద్దపల్లి జిల్లా లోని ఉన్నత పాఠశాలల్లో నవంబర్ 12 నుంచి డిసెంబర్ 12 వరకు మొదటి విడుత లో 30 పాఠశాలల తనిఖీ చేయాలని నిర్ణయించామన్నారు.మనం ఇప్పటి వరకు 16 ఉన్నత పాఠశాలలో అకాడమిక్ ప్యానల్ బృందాలు తనిఖీ చేసి తాము పరిశీలించిన పాఠశాల లో ఉపాధ్యాయ బోధనా తీరు, విద్య అభివృద్ధి కార్యక్రమాలు, విద్యార్థుల కనీస అభ్యాసన సామర్థ్యం, విద్యార్థుల హాజరు సంఖ్య వంటి వివరాలను అందించారని కలెక్టర్ తెలిపారు. అకాడమిక్ ప్యానెల్ అందించిన సమాచారం మేరకు పాఠశాలల్లో బోధన పద్ధతుల్లో చేస్తున్న మార్పుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల టి.ఎల్.ఎం పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పిల్లలకు పాఠాలు అర్థం అవుతున్నాయో లేదో పరిశీలించాలని, రాబోయే నెల రోజుల వ్యవధిలో ఉపాధ్యాయుల పని తీరు మార్చుకోవాలని లేని పక్షంలో కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని కలెక్టర్ అన్నారు. ప్రతి సబ్జెక్టు బోధనలో అకాడమిక్ ప్యానెల్ అందించిన సూచనలను అమలు చేసేలా చూడాలని అన్నారు. తరగతి గదులలో పాటల బోధన సమయంలో పిల్లలను ఎక్కువగా ఇంటరాక్ట్ చేయాలని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు చదవడం,రాయడం పట్ల అవగాహన కలిగి ఉండేలా విద్యా బోధనలు అందించాలని తెలిపారు. పాఠశాలలకు పిల్లలు రెగ్యులర్ గా హాజరు అయ్యే విధంగా పర్యవేక్షించాలన్నారు. సిలబస్ సకాలంలో పూర్తి చేస్తూనే పిల్లలకు పాఠాలు అర్థమయ్యేలా బోధన ఉండాలని,పిల్లల విద్యా ప్రమాణాలు పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ అన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల శ్రద్ధ కనబరిచి బోధన చేయాలని, ఆసక్తి లేకుండా విధులు నిర్వహించే ఆలోచన ఉంటే ఉపాధ్యాయులు సెలవు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి తరగతి గదిలో కనీసం 80% విద్యార్థులకు పాఠ్యాంశాల పట్ల అవగాహన ఉండాలని, అవసరమైతే పాఠశాల స్థాయిలో అదనపు తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి పిఎం. షేక్, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ ప్రక్రియలోఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

కోదాడ : డిసెంబర్ 02 ( తెలంగాణ పత్రిక)





నామినేషన్ ప్రక్రియలోఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.అనంతగిరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అనంతగిరి, కిష్టపురం, అమీనాబాద్, కోదాడ మండలం గుడిబండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గుడిబండ, అడ్లూర్, తొగర్రాయి, అల్వాల పురం సర్పంచ్ లకు, వార్డు సభ్యుల ఎన్నిక నిమ్మిత్తం కొరకు ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని,అనంతగిరి ఎంపిడిఓ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. నామినేషన్ కేంద్రాలలో సాయంత్రం 5, గంటల తర్వాత నామినేషన్ వేయుటకు అభ్యర్థులు ఉంటే వారికి టోకెన్లు జారీ చేయాలని ఆదేశించారు.అనంతగిరి ఎంపిడిఓ కార్యాలయంలో నామినేషన్ ఆన్లైన్ చేసే విధానాన్ని పరిశీలించారు. నామినేషన్ లను స్వీకరించిన తరువాత వెంటనే ఎలాంటి తప్పులు దొర్లకుండా టి పోల్ యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ సూర్యనారాయణ,తహసీల్దార్లు హిమబిందు, వాజీద్ అలీ, ఎంపిడిఓ లు హరిసింగ్, ఇజాక్ హుస్సేన్,ఎం పి ఓ సుస్మా,ఆర్ ఓ లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని,మంత్రి శ్రీధర్ బాబు, అధికారులకు సూచన

రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక)





ఫ్యూచర్ సిటీ లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం రంగారెడ్డి జిల్లా గ్లోబల్ సమ్మిట్ వేదిక వద్ద రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మరియు జిల్లా ఇంచార్జీ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు దిశా నిర్దేశంఈ సందర్భంగా మంత్రి సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేశారు. ఈ నెల 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేయాలని, ఎక్కడ పనులను పెండింగులో పెట్టకుండా వేగవంతగా పూర్తి చేయాలని, 6వ తేదీన డ్రై రన్ చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని, ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై సమీక్షించారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, మన అతిథులు, వారికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రెవెన్యూ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటి కమిషనర్ శశాంక, రాచకొండ కమీషనర్ సుధీర్ బాబు, ప్రోటోకాల్ సెక్రటరీ నర్సింహా రెడ్డి, అధికారులు ప్రేమ్ రాజ్, హైదరాబాద్ మెట్రోపాలిటన్ నీటి సరఫరా బోర్డు ఎండి కె.అశోక్ రెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రా రెడ్డి, ఆర్ అండ్ బి, ఫైర్ సేఫ్టీ, ట్రాన్స్పోర్ట్, ఆర్టీసీ, టిజిఎస్పీడిసిఎల్, టూరిజం, ఆరోగ్య శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి రంగారెడ్డి జిల్లా గారిచే జారీ చేయనైనది..

# ఇష్టా ఫెస్ట్ - 2025: విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాణించాలి

పటాన్చెరువు నియోజకవర్గం డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక





పటాన్చెరు లోని ఐఐటి చుక్కారామయ్య ఇష్టా విద్యాసంస్థలు మూడు రోజులపాటు నిర్వహించిన "ఇష్టా ఫెస్ట్ - 2025" సాంస్కృతిక, క్రీడా వేడుకల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లి చదువులో మాత్రమే కాకుండా క్రీడలు, కళలు, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని ప్రోత్సహించారు. విద్యావేత్త డి. వెంకటేశ్వర్ రావు ఫుడ్ ఫెస్ట్‌ను ప్రారంభించగా, చైర్మన్ కార్తీక్ కోట, డైరెక్టర్ కె. వినోద్ కుమార్ ప్రధాన అతిథులను శాలువా కప్పి, స్మారక చిహ్నాలతో సత్కరించారు. హైకోర్టు అడ్వకేట్ సుంకరి నరేష్, నిత్యం చదువులో ఒత్తిడిలో ఉన్న విద్యార్థులు స్పోర్ట్స్, ఫుడ్, కల్చరల్ ఫెస్టివల్ ద్వారా ఉత్సాహంగా పాల్గొన్నారని, ఈ కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించిన విద్యాసంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. చైర్మన్, డైరెక్టర్‌లు ఒత్తిడి లేని విద్య అందించడం ఇష్టా విద్యాసంస్థల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటేల్ గూడ, బీరంగూడ, సంగారెడ్డి బ్రాంచ్‌లు, విజన్ స్కూల్, సెయింట్ జోసెఫ్ స్కూల్‌ల ప్రిన్సిపల్స్, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, రీపోలింగ్ కు అస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలి

రంగారెడ్డి జిల్లా, డిసెంబర్ 02, (తెలంగాణ పత్రిక)





మంగళవారం గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ జరిపించారు. ఈ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నిశితంగా పరిశీలించారు. జిల్లాలోని రంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ డివిజన్లలోని ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. జిల్లాలోని 526 గ్రామ పంచాయతీల సర్పంచ్, 4668 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్ కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులతోపాటు, ఓ.పీ.ఓల ర్యాండమైజేషన్ జరిపారు. అనంతరం పోలింగ్ సిబ్బంది శిక్షణ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అధికారులు అన్ని విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని, ఎన్నికల విధులు పూర్తి అవగాహనతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, రీపోలింగ్ కు అస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీపీఓ సురేష్ మోహన్, నోడల్ అధికారి శ్రీలక్ష్మి, నోడల్ అధికారులు, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతచారి వర్ధంతిని ప్రతి ఒక్కరు నిర్వహించుకోవాలి.... బీసీ జేఏసీ

నేరేడుచర్ల: డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి అమరుడు అయినటువంటి కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతిని పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఘనంగా నిర్వహించుకోవాలని బీసీ జేఏసీ నాయకులు జింకల భాస్కర్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా తను ఎల్బీనగర్ చౌరస్తాలో ఒంటిపై పెట్రోలు పోసుకొని జై తెలంగాణ అని పోరాడి డిసెంబర్ 3వ తారీఖున మరణించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి అమరుడైనటువంటి శ్రీకాంతచారి వర్ధంతిని ప్రభుత్వమే నిర్వహించాలని, ఆయన చేసిన త్యాగాన్ని ప్రభుత్వం గుర్తించి డిసెంబర్ 3న సెలవు దినంగా ప్రకటించి పాఠ్య పుస్తకాల్లో ముద్రించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు, తెలంగాణ ఉద్యమకారుల వేదిక నియోజకవర్గ కన్వీనర్ రాపోలు నవీన్ బీసీ సంఘం నాయకులు చిలకరాజు శ్రీను, ఆకుల జగతయ్య గౌడ్,కొమరాజు వెంకట్,గూడ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య కు పిఆర్టియు నాయకులు వినతి పత్రం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



హైదరాబాద్ డిఎస్సి కార్యాలయంలో విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య కు పిఆర్టియు నాయకులు వినతి పత్రాన్ని అందించారు . రాష్ట్రస్థాయిలో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక ఫిజికల్ డైరెక్టర్ అదేవిధంగా ఈ మధ్యకాలంలో అప్గ్రేడ్ అయినా ఉన్నత పాఠశాలకు ప్యానల్ గ్రేడ్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని విన్నవించారు . ఈ కార్యక్రమంలో పిఆర్టియు టి ఎస్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు పులగం దామోదర్ రెడ్డి , రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్ , మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి , ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు , జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్ తదితరులు పాల్గొన్నారు .

# వెల్దుర్తి మండల వ్యాప్తంగా నేటి నుండే నామినేషన్ల స్వీకరణ

-వెల్దుర్తి ఎంపీడీవో ఉమాదేవి

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,02 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండల వ్యాప్తంగా నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఉమాదేవి తెలిపారు. వెల్దుర్తి మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలు ఉన్నాయని, 200 వార్డు సభ్యులకు మూడో విడత ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈరోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరిస్తామని ఎన్నికల నిబంధనల మేరకు పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయాలని సూచించారు

# రాజారం లో కాంగ్రెస్ అభ్యర్థి మందుల అరుణ గెలుపు కాయం

(తెలంగాణ పత్రిక డిసెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశీస్సులతో రాజారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మందుల అరుణ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం మహిళల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారికి స్వయం సహాయక సంఘాలకు పావలా వడ్డీ రుణాలు చిరు వ్యాపారులకు ఆర్థిక ప్రోత్సాహం ఆర్టిసి బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రమాద బీమా ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను పెడుతుందని అలా అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి రాజారం గ్రామ ప్రజలంతా కాంగ్రెస్ అభ్యర్థి అయినా మందులు అరుణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె గ్రామ ప్రజలను కోరారు.

# జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కస్తూరి సరిత సురేష్

చిలుకూరు డిసెంబర్ 02: ( తెలంగాణ పత్రిక )



మండల పరిధిలోని చిలుకూరు లో ఏర్పాటు చేసిన స్థానిక ఎన్నికల నామినేషన్ కేంద్రంలో జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థి కస్తూరి సరిత సురేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ ప్రజలు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ తమకు ఓటు వేసి మమ్మల్ని ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని. గ్రామ అభివృద్ధికి నా లక్ష్యం. ఎల్లప్పుడూ ఊరిలో అందరికీ అందుబాటులో ఉంటూ ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తాను ఆహ్వానిశలు కృషి చేస్తానని. ప్రజా సంక్షేమం. పారదర్శక పాలన లక్ష్యంతో ముందుకు వస్తున్న నన్ను అభ్యున్నతి కోసం మీ ప్రతి ఒక్క ఓటు ఒక ఆయుధంగా ఇవ్వాలని కోరారు. చిలుకూరు గ్రామ ప్రజలు అందరూ నన్ను భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశిస్తున్నాను. అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలియజేస్తున్నాను,

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన సంగీతం శ్రీనివాస్



తెలంగాణ పత్రిక ప్రతినిధి

రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సమక్షంలో గాంధీ భవన్‌లో సంగీతం శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియామక పత్రం స్వీకరించారు. సిరిసిల్లలో సంబరాలు ఈ నియామకం జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో అపారమైన ఉత్సాహాన్ని పార్టీ బలోపేతం, గ్రామ స్థాయిలో పార్టీ విస్తరణ, చేనేత కార్మికుల సమస్యలు సిరిసిల్లలో కరెంటు సబ్సిడీ సమస్య తదితర అంశాలపై పరిష్కారం, సిరిసిల్ల అభివృద్ధిని వేగవంతం చేయడం వంటి కీలక అంశాలపై టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ చర్చించి వాటిని పరిష్కరించాలని కోరారు కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన నమ్మకం, శక్తి, జోష్ వెల్లివిరిసింది. సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్‌కు కొత్త దిశ చూపే నాయకుడు వచ్చాడని, పార్టీ ఐక్యంగా బలపడే రోజులు మొదలయ్యాయని కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త నాయకత్వం తో సిరిసిల్ల బలోపేతం అవుతుందనే ధీమా.

## సిఐటియు మహాసభలను విజయవంతం చేయాల

- సిఐటియు నాయకులు గౌరీ



వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,02 (తెలంగాణ పత్రిక):

డిసెంబర్ 7న మెదక్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్మిక మహా ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు గౌరీ పిలుపునిచ్చారు వెల్దుర్తి మండల కేంద్రంలో మంగళవారం సిఐటియు రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరిం చారు సిఐటియు 5వ రాష్ట్ర మహాసభకు పెద్ద ఎత్తున కార్మికులు కర్షక సోదరులు హాజరై విజయవంతం చేయాలని సూచించారు కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో లచ్చయ్య సాయిలు సత్యనారాయణ మరియు కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ వర్ధంతి కరపత్రాల విడుదల

- సమక విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాంతారావు
- పూలే అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 2 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

భారతదేశ ముద్దుబిడ్డ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కరపత్రాన్ని విడుదల చేసిన భద్రాచలం ప్రముఖ విద్యాసంస్థల అధినేత,డాక్టర్ కాంతారావు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామల సత్యం మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్రాజ్, తెలంగాణ సోషలిస్టు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు, పాల్గొని తన సేవలను గుర్తించి డాక్టర్ కి శాలువాతో సన్మానం చేయడం జరిగింది, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆశయాల సాధన కోసం నిరంతరం కూలీ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతూ నమస్ సమాజం రాజ్యాధికారం బహుజనులు అంతిమ లక్ష్యమని వారు తెలియజేసినారు,

# డీసీసీ అధ్యక్ష నియామక పత్రం అందుకున్న నందయ్యా

తెలంగాణ పత్రిక డిసెంబర్ 2 జగిత్యాల జిల్లా ప్రతినిధి



హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో మంగళవారం టిపిసిసి విస్తృతస్థాయి సమావేశం జరుగగా జగిత్యాల జిల్లా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య పాల్గొన్నారు. ఈ మేరకు జగిత్యాల డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన గాజంగి నందయ్యాకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, సీఎం లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల అధ్యక్షులు కృషి చేయాలని మండల, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలు తొందర్లోనే పూర్తిస్థాయిలో నియమించాలని రాబోవు స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించే విధంగా డిసిసి అధ్యక్షులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపిచ్చారు.

# కార్పొరేట్ సంస్థలు పెట్టు బడిదారుల కోసమే లేబర్ కోడ్‌లు

- రద్దు చేసే వరకు కార్మిక ఐక్య ఉద్యమాలు...
- సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్...

ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక)




ఖమ్మం నగరం దేశంలో ఉన్న బడా పెట్టుబడిదారులు కార్పొరేట్ సంస్థల కోసం కార్మికుల హక్కులను బలిపీఠం పై పెట్టి కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నాలుగు లేబర్ కోడ్ లను అమలు పరుస్తున్నదని ఇది ముమ్మాటికి కార్మిక వ్యతిరేక చర్య అని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ ఆరోపించారు. ఖానాపురం హవేలీ సిపిఐ(ఎం) జనరల్ బాడీ సమావేశంలో బండారు రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రానికి ముందు నుండి కార్మికులు ఎన్నో పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందో దాని వెనుక పెట్టుబడిదారుల ఒత్తిడి ఎంత ఉన్నదో కార్మికులు అర్థం చేసుకోలేని స్థితిలో లేరని కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారుల అడుగులకు మడుగులు ఒత్తే స్థాయికి దిగజారి కార్మికులను బలిపశువులను చేయడం హేయమైన చర్య అని వెంటనే ప్రభుత్వం 4 కొత్త లేబర్ కోడులను ఉపసంహరించుకోకపోతే భవిష్యత్తులో అన్ని కార్మిక సంఘాలు వామపక్ష లౌకికవాద పార్టీలు ఏకమై ఈ ప్రభుత్వాన్ని సవాల్ చేసే విధంగా ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు. ప్రభుత్వాలు కార్మికుల శ్రమను గౌరవించకుండా శ్రమ శక్తికి తగిన విధంగా వేతనాలు ఇవ్వకుండా వారి హక్కులను హరిస్తూ పెట్టుబడుదారులకు లాభాలు చేకూర్చడం కోసం ఈ చట్టాలు తేవడం రాజ్యాంగ విరుద్ధమని ఈ కొత్త చట్టాలు అమలు జరిగితే కార్మికులపై పని ఒత్తిడి పెరగటంతో పాటు కనీస వేతనాలకు కూడా నోచుకోరని సంఘం పెట్టుకొని సమ్మె చేసే హక్కును కోల్పోతారని పర్మినెంట్ ఉద్యోగాలు లేకుండా పోతాయని మహిళా కార్మికులు రాత్రి వేళల్లో పనిచేయడం వల్ల వారికి ఎలాంటి రక్షణ లేకుండా పోతుందని కార్మికులకు సమస్యలు ఎదురైతే ఎవరిని అడగాలో కూడా తెలియని పరిస్థితుల్లో ఈ కొత్త చట్టాలు అయోమయంగా అస్తవ్యస్తంగా ఉన్నాయని విమర్శించారు. ఈ చట్టాలు కార్మికులకు ఎక్కడా రక్షణ కల్పించే చర్యలు తీసుకోలేదని యజమానులు అనుకూలంగా మాత్రమే ఈ చట్టాలు ఉన్నాయని వెంటనే ఈ చట్టాలను ఉపసంహరించుకోవాలని లేని ఎడల కార్మికులను ఏకం చేసి భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా అకడమిక్ సెల్ బాధ్యులు బోడపట్ల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి,కత్తుల అమరావతి, మండల కమిటీ సభ్యులు గాలి అంజయ్య, సత్తెనపల్లి శ్రీను, టి మంగమ్మ, జట్ల ఆనందరావు, సీనియర్ నాయకులు చిలకల వెంకటేశ్వర్లు, యలమద్ది నారాయణరావు, వేదగిరి మురహరి, కర్ల వీరస్వామి, పెద్ది నాగయ్య, వనజ, కోరిన్ని వెంకటి, తొండపు రామకృష్ణ, సిహెచ్ నాగమల్లు, మన్నెం హనుమంతరావు, మేదరమెట్ల గిరిప్రసాద్, రాటకొండ పున్నయ్య, కుర్రి రవి, బోడ పోతుల వెంకటేశ్వర్లు, జె.కె తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నేతకు ఘన నివాళి

నేరేడుచర్ల: డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక



సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు సోదరుడైన బీసీ నేత ఆకారపు జానకి రాములు అనారోగ్యంతో మృతి చెందగా బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘన నివాళు లర్పించారు మంగళవారం నాడు జానకి రాములు భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసిన అనంతరం బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ. ఈ ప్రాంతంలో జరిగిన అన్ని బీసీ ఉద్యమాలలో జానకి రాములు ఎంతో బాధ్యతగా ముందుండి నడిచేవాడని, బీసీల హక్కులు అయిన రిజర్వేషన్ కొరకు విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీల అభ్యున్నతి కొరకు సమావేశంలో పాల్గొని ఎంతో విలువైన సలహాలు ఇచ్చే వాడని, బీసీలకు ఎప్పటికైనా రాజ్యాధికారం సిద్ధిస్తుందని ఆశతో జీవించాడని, సమీప భవిష్యత్తులో బీసీలు రాజ్యాధికారం వచ్చే ఈ తరుణంలో ఆయన భౌతికంగా మన మధ్య లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు.బీసీలను రాజకీయంగా సామాజికం గా ఆర్థికంగా ఉన్నత స్థాయిలోకి తీసుకెళ్లేందుకు బీసీ ఉద్యమాన్ని ముందుకు నడిపించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క బీసీ ఉద్యమించాలని ఆయన కోరారు. జానకి రాములుకు నివాళులర్పించిన వారి లో నేరేడుచర్ల మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను,జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, గోరుగంతం శ్రీను గోపిశెట్టి సతీష్ చిలక ర్రాజు జానయ్య నన్నెపంగ నగేష్ ఉన్నారు.

# ప్రణాళిక ప్రకారం చదివి.. ఉన్నత స్థానాలకు ఎదగాలి

- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- బోయినపల్లి మోడల్ స్కూల్ లో ఆకస్మిక తనిఖీ

బోయినపల్లి, డిసెంబర్ 02, తెలంగాణ పత్రిక



ప్రతి విద్యార్థి ప్రణాళిక ప్రకారం చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి మోడల్ స్కూల్‌లో మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు, విద్యాలయం ఆవరణ, మధ్యాహ్న భోజనం మెనూ, తయారీని పరిశీలిం చారు. మెనూ ప్రకారం ఈరోజు ఏ ఆహార పదార్థాలను సిద్ధం చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. 7వ తరగతి గదిలో ఇంగ్లీష్ పాఠం కొనసాగు తుండగా, పరిశీలించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ప్రతి రోజూ స్కూల్‌కు రావాలని విద్యార్థులకు సూచించారు. సిలబస్ ఫిబ్రవరిలో పూర్తి చేయాలని, వార్షిక పరీక్షలకు సాధన చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థు లందరూ అన్ని పాఠ్యాంశాల పై పట్టు సాధించాలని, ఇంగ్లీష్ లో అనర్గళంగా మాట్లాడేలా సిద్ధం కావాలని పిలుపు ఇచ్చారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

## కేశప్పగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థి మల్లం పద్మ నామినేషన్ దాఖలు

**అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 2, తెలంగాణ పత్రిక.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలో ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంటున్న వేళ, కేశప్పగూడెం గ్రామపంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిగా మల్లం పద్మ మంగళవారం నాడు అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామ ప్రజల మద్దతుతో, కార్యకర్తల ఉత్సాహంతో జరిగిన ఈ కార్యక్రమం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సుంకవల్లి వీరభద్రం ప్రత్యక్ష పర్యవేక్షణ ఈ నామినేషన్ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం ప్రత్యేకంగా హాజరై మల్లం పద్మకు బలాన్నిచ్చారు. వీరభద్రం మాట్లాడు తూ "కేశప్పగూడెం గ్రామం అభివృద్ధి చెందాలంటే ప్రజలతో కలసికట్టుగా పనిచేసే నాయకత్వం అవసరం. మల్లం పద్మ ఓహోదా కోసం కాదు, ప్రజల సేవ కోసం నిలబడిన అభ్యర్థి. ఆమె విజయం కేవలం కాంగ్రెస్ పార్టీ విజయం



మాత్రమే కాదు, గ్రామాభివృద్ధికి నాంది కూడా అవుతుంది" అని పేర్కొన్నారు.

# నిర్బంధాలతో పాలన సాగించలేరు

**- అక్రమ అరెస్టులు పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టండి**
**- ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయండి: కాపు సీతాలక్ష్మి**

**కొత్తగూడెం ఆర్ సి డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్రమ అరెస్టులతో పాలన సాగించలేరని, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం పర్యటన నేపథ్యంలో టూ టౌన్ పోలీసులు కాపు సీతాలక్ష్మిని హౌస్ అరెస్ట్ చేశారు. ఆమె స్పందిస్తూ ప్రజా పాలన చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాల పాలన కొనసాగిస్తుందని మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి పెట్టకుండా, ప్రశ్నించే వారిని అరెస్టు చేయడంపై దృష్టి పెడుతున్నారని విమర్శించారు. స్థానిక ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తూ సీఎం కొత్తగూడెంలో పర్యటిస్తున్నారని చెప్పారు. అరకొరగా ఇందిరమ్మ చీరలు ఇచ్చి ఆ చీరలనే కట్టుకొని సభకు రావాలని



చెప్పడం ఎన్నికల కోడ్ ఉల్లంఘన కాదా అని ప్రశ్నించారు. అదుపులోకి తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ లో చేరిన నాగారం మాజీ సర్పంచ్‌లు బానోతు రాజా,మంగమ్మ

**- కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న మాజీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**

**కొత్తగూడెం ఆర్సి డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్‌లు, బానోత్ రాజా, బానోతు మంగమ్మ, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, కాంగ్రెస్ పార్టీలోలి చేరారు. మంగళవారం నాగారంలో జరిగిన కార్య క్రమంలో, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలో చేర్చుకున్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ కే సాధ్యం-కొత్వాల తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని,కొత్వాల, అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి, నాయకత్వంలో రాష్ట్రంలో బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపడుతున్నారని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు విజయం సాధించేలా చూడాలని,కొత్వాల అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్వంచ మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,సొసైటీ మాజీ డైరెక్టర్ చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు వీసంశెట్టి శ్రీనివాసరావు,



ముత్యాల మంగయ్య, జలగం హనుమంతయ్య, జలగం బాబురావు, మెంటం రాము, జలగం ఈశ్వరయ్య, సుధాకర్, చౌగాని నాగేశ్వరరావు, బానోతు వినయ్, బానోతు ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్





**- బోయినపల్లి ఏఎంసీలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన**

**బోయినపల్లి, డిసెంబర్ 02, తెలంగాణ పత్రిక**

గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మంగళవారం పరిశీలించారు. బోయినపల్లి లోని ఆర్ఓ కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను తనిఖీ చేశారు. నామినేషన్ తోపాటు అభ్యర్థి నూతన బ్యాంక్ ఖాతా కచ్చితంగా ఉండాలని, అన్ని వివరాలు నింపాలని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటించిన తరువాత వారితో ఎన్నికల నియమావళి, వ్యయం వివరాల అందజేతపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అనంతరం హెల్ప్ డెస్క్ పరిశీలించి, అధికార ులు, సిబ్బందికి సూచనలు చేశారు. బోయినపల్లి జడ్పీ హై స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి, చేయాల్సిన ఏర్పాట్లపై ఎంపీడీఓ కు సూచనలు చేశారు.

**లారీలు అందుబాటులో ఉండాలి**

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన మేర లారీలు అందుబాటులో ఉండాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. బోయినపల్లి మండల కేంద్రంలోని ఏఎంసీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం తేమ శాతం, తూకం తనిఖీ చేశారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన టార్పాలిన్, వసతులు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే సమీప రైస్ మిల్లులకు తరలించాలని, ట్యాబ్ ఎంట్రీ వేగంగా పూర్తి చేసి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ధాన్యం నిలువలకు అనుగుణంగా లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల వాడ ఆర్డీఓ రాధాభాయ్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్. జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ నారాయణ రెడ్డి, ఎంపీడీఓ జయశీల తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ప్రమాద ఘటనలో న్యాయం కోసం డిపో ముందు బైఠాయింపు

**హయత్ నగర్ డిసెంబర్ 02( తెలంగాణ పత్రిక ):**

హయత్ నగర్ బస్సు డిపో- 2 కి సంబంధించిన బస్సు సాయి కృష్ణ (19) కుడిచేయి పైనుంచి వెళ్లిన బస్సు.డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల కుడిచేయి తీయవలసి వచ్చిందని హయత్ నగర్-2 బస్సు డిపో ముందు ధర్నా నిర్వహించిన బాధితులు.గత నెల 27 వ తేదీన వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని పిస్తా హౌస్ ముందు ఈ ఘటన చోటు చేసుకుంది.అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదంటూ బస్సు డిపో ముందు ధర్నా నిర్వహించారు. వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.ఆ కేసు కొట్టేస్తామని ఎస్సై చెప్పాడని బాధితులు నేరుగానే ఆరోపణ చేస్తున్నారు.ప్రమాదంలో గాయపడిన సాయి కృష్ణ కి మూడు మేజర్ శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉంటుందని డాక్టర్లు చెప్పడంతో తల్లిదండ్రులు ఆయన పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు.ఈ ఘటన పై అధికారులు స్పందించిన తీరు మరింత బాధకు గురి చేస్తుందని సాయి కృష్ణ తల్లిదండ్రులు అభిప్రాయం చేస్తున్నారు.




## అయ్యప్ప స్వాముల ఆశీర్వాదం తీసుకున్న చిమ్మపుడి బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుత్తా రవి



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 2 (తెలంగాణ పత్రిక)**

రఘునాధపాలెం మండలం చిమ్మపుడిగ్రామంలో శబరిమళ ఇరుముడికి బయలుదేరుతున్న 38 మంది అయ్యప్ప స్వాముల దగ్గరకు సర్పంచ్ అభ్యర్థి గుత్తా రవి వెళ్లి వారి ప్రయాణం విషయాలను గురించి అడిగి తెలుసుకున్నారు స్వాములు 41 రోజు దీక్షలు చేసి దర్శనానికి వెళ్ళుచున్న సందర్భముగా మంచి దర్శనం సుఖప్రయాణం జరగాలని వారి కుటుంబాన్ని ఆ అయ్యప్ప స్వామి చల్లగా దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట దొంతు సత్యనారాయణ, గొర్రె శ్రీనివాస రావు, వార్డు అభ్యర్థులు గుండ్ల ముత్తయ్య, కాళంగి వీరబాబు, మద్దుల నాగేశ్వరావు, పెద్దలు ఎర్ర వెంకటరెడ్డి, డి.వెంకటేశ్వర్లు, ఎస్. వీరబాబు, ఆర్. రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి వెల్వర్తి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా.



**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం డిసెంబర్ 2.**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామ ఓటర్లు తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని మండల పరిధిలోని వెలువర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చెముడాల అనిత నర్సింగ్ అన్నారు సోమవారం వెలువర్తి క్లస్టర్ లో తన నామినేషన్ సమర్పించి అనంతరం మాట్లాడుతూ తనను ఆదరించి గెలిపిస్తే గ్రామంలోని మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను తీర్చడానికే స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా నిలుపుతానని ఆమె తెలిపారు నామినేషన్ కు భారీగా కాంగ్రెస్ కార్యకర్తలతో ర్యాలీతో తరలివచ్చి నామినేషన్ దాఖలు చేసినారు.

## కిషోర రక్ష ప్రోగ్రామ్ను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు




**నర్సంపేట డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భానోజీపేట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కిషోర రక్ష ప్రోగ్రామ్ను మైనార్టీ స్కూలు నర్సంపేటలో వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు ఆకస్మిక తనిఖీలో భాగంగా పిల్లలకు జరుగుతున్న వైద్య పరీక్షలను పరిశీలించి తగిన సూచనలను వైద్య సిబ్బందికి సూచించారు అదే విధంగా హాస్టల్లో పిల్లలకు సరఫరా చేస్తున్న భోజన పదార్థాల గూర్చి తెలుసుకొని మెనూ ప్రకారము భోజనాలను పిల్లలకు సుచి శుభ్రతగా అందించవలసిందిగా ప్రిన్సిపాల్ ను ఆదేశించి నారు

## మల్కారం నామినేషన్ కేంద్రంలో నామినేషన్ల కోలోహలం

**- రాచూరిపల్లి, పెద్ద గొల్లగూడెం మరియు మల్కారం కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు**

**అశ్వరావుపేట ఆర్ సి, డిసెంబర్ 2, తెలంగాణ పత్రిక.**



అశ్వరావుపేట నియోజకవర్గం, దమ్మపేటమండలంలో మల్కారం పంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థిగా సున్నం రుక్మిణి, రాచురుపల్లి కాంగ్రెస్ అభ్యర్థిగా రావుల అనుసూర్య మరియు పెద్ద గొల్లగూడెం కాంగ్రెస్ అభ్యర్థిగా రావుల అప్పారావు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు మరియు నాయకులు భారీ ఎత్తున చేరుకొని నామినేషన్ కేంద్రంలా వార్డు మెంబర్లు సర్పంచులు నామినేషన్ వేశారు.

## “ సజ్జనాయక్ తండా సర్పంచ్ బానోత్ ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నిక!



సదాశివనగర్, డిసెంబర్2(తెలంగాణ పత్రిక):

తెలంగాణలో ఈసారి లోకల్ బాడీ ఎలక్షన్స్ లో కొంత మందిని అదృష్టం వరుస్తుంది. రిజర్వేషన్ కేటాయింపులో భాగంగా గ్రామా ల్లో కొంతమందికి లక్కు కలిసి వస్తుంది. సదాశివనగర్ మండలం సజ్జానాయక్ తండా సర్పంచ్‌గా బానోత్ ప్రకాష్ ఏకగ్రీవం గా ఎన్నుకయ్యారు. ఉప సర్పంచ్ రాథోడ్ దీప్తిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తండా నాయకులు వారిని మిఠాయిలు తినిపించి అభినందనలు తెలిపి తండా అభివృద్ధికి సహకరిం చాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యం..

- కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి.
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 2 ( తెలంగాణ పత్రిక )

స్థానికసంస్థల ఎన్నికల కోసం పెద్దపల్లి మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. కార్యకర్తలకు ఎన్నికలకు సంబంధించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఫిర్యాదులు, సందేహాల నివృత్తికి కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను వినియోగించుకోవాలి

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డిడిసెంబర్ 02 (తెలంగాణ పత్రిక )న్యూస్ ప్రతినిధి..

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌లను ప్రజలు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ఫిర్యాదులు, సందేహాలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 - 276155, హెల్ప్ డెస్క్ ఫోన్ నెంబర్ 8125352721 లలో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## నామినేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య సూచించారు



వెల్దుర్తి మండల ప్రతినిధి, డిసెంబర్,02 (తెలంగాణ పత్రిక):

రేపటి నుంచి మూడో విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య సూచించారు వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు మూడో విడత ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులకు ఇబ్బంది కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అభ్యర్థులకు సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వెల్దుర్తి తాసిల్దార్ శ్రీనివాస్ చారి ఎంపీడీవో ఉమాదేవి ఆర్ఐ నర్సింగ్ యాదవ్ వ్యవసాయ అధికారి ఝాన్సీ వెల్దుర్తి కార్యదర్శి బలరాం రెడ్డి మరియు వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేయాలి

- సర్పంచ్ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ కృషి చేయాలి
- యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్....

నర్సంపేట డిసెంబర్ 2 తెలంగాణ పత్రిక

ఈ నెల 5న నర్సంపేటలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు..నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేడు జరిగిన యుత్ కాంగ్రెస్ సమావేశంలో నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్యా, వైద్యం, రోడ్లు, త్రాగునీరు, సాగునీరు, పలు ప్రభుత్వ రంగ సంస్థల భవనాల నిర్మాణాలను చేపట్టి



నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే గొప్ప సంకల్పంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి వారిని ఒప్పించి మెప్పించి నియోజకవర్గ అభివృద్ధికీ 1000 కోట్ల నిధులను తీసుకొచ్చి ఈనెల 5న సీఎం రేవంత్ రెడ్డి చేతుల శంకుస్థాపన పనులను ప్రారంభోత్సవం చేసుకోబోతున్న సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నానని అన్నారు, నియోజకవర్గంలో సీఎం రేవంత్ రెడ్డి మొదటి సభను విజయవంతం చేయవలసిందిగా యూత్ కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు, అదే విధంగా నియోజకవర్గంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రమించాలని రాష్ట్రంలోనే అత్యధిక సర్పంచ్ స్థానాలను మన నియోజకవర్గంలో గెలిపించుకొని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గౌరవ ప్రతిష్టలు రాష్ట్రవ్యాప్తంగా చాటే బాధ్యత ప్రతి యూత్ కాంగ్రెస్ నాయకుడిపై ఉందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్లగౌడ్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రూపిక శ్రావణ్ కుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పల్స ప్రశాంత్ గౌడ్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, చెన్నారావుపేట మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద నరేష్, ఖానాపూర్ మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లం హరీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గద్ద అఖిల్, మహమ్మద్ సల్మాన్, దేశి సాయి పటేల్, మచ్చకంటి మనోజ్ కుమార్, మంచాల హరీష్, గద్ద నిఖిల్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

## పంతులుతండా గ్రామ ప్రజలకు లావుడ్య చిన్నా అను నేను, మీ సేవలో నిలబడటానికి సర్పంచిగా పోటీ చేస్తున్నాను

అక్కన్నపేట తెలంగాణ పత్రిక.డిసెంబర్ 02

మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి, పారదర్శకమైన, నిజాయితీతో కూడిన పాలన అందించడానికి నేను ఈ కింది హామీలతో మీ ముందుకు వస్తున్నాను. నా ప్రధాన ఐదు హామీలు: శుభ్రమైన గ్రామం, ఆరోగ్యకరమైన పల్లె: ప్రతి వీధిలో క్రమం తప్పకుండా చెత్త తొలగింపు మరియు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం. పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి, దోమలు, ఈగలు లేని ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించడం. ప్రతి ఇంటికీ సురక్షితమైన త్రాగునీరు: ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా సురక్షితమైన, శుభ్రమైన త్రాగునీటిని సరఫరా చేసే వ్యవస్థను బలోపేతం చేయడం. వేసవిలో కూడా నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవడం. పక్కా రోడ్లు, మెరుగైన రవాణా: గ్రామంలోని ప్రధాన రోడ్లతో పాటు, అంతర్గత మట్టి రోడ్లను కూడా పక్కా సిమెంట్ రోడ్లుగా మార్చడానికి కృషి చేయడం. రోడ్ల మరమ్మత్తులను తక్షణమే




చేపట్టడం. విద్య మరియు యువత సాధికారత: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు, డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయించి, నాణ్యమైన విద్యను ప్రోత్సహించడం. యువత కోసం నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ఉపాధి అవకాశాల కోసం సహాయం అందించడం. పారదర్శక పాలన (డబ్బు దుర్వినియోగం ఉండదు): ప్రతి ప్రభుత్వ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడటం. గ్రామానికి వచ్చిన ప్రతి పైసా లెక్కను గ్రామసభలో ప్రజల ముందు ఉంచడం, ఎటువంటి అవినీతికి తావు ఇవ్వకపోవడం. నన్ను గెలిపిస్తే, నేను కేవలం పాలకుడిగా కాకుండా, మీలో ఒకడిగా, మీ సేవకుడిగా ఉంటానని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నాను. మీ ఆశీస్సులు ఒక్కసారి నా పైన నమ్మకం పెట్టి రాబోయే ఎలక్షన్లలో సర్పంచ్ గా పోటీ చేస్తున్నాను కాబట్టి భారీ మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాను..

## గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పంచాయతీ ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లు

పెద్దపల్లి,ప్రతినిధి డిసెంబర్ 2 ( తెలంగాణ పత్రిక )

పంచాయతీ ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి పంచాయతీ ఎన్నికల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూపంచాయతీ ఎన్నికలకు మరో 9 రోజుల సమయం ఉందని, రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ కల్పించాలని, రెండవ దశ సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తయిన తర్వాత పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత నిబంధనల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన,



గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ ముద్రణ ప్రణాళిక చేసుకోవాలని అన్నారు.బ్యాలెట్ బాక్సుల తరలింపు కోసం రవాణా సౌకర్యాలు కల్పించాల న్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ప్రచార ఖర్చుల వివరాలు నమోదు చేసేందుకు రిజిస్టర్ లు అందించాలన్నారు. పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ప్రచార వ్యయ వివరాలను రిటర్నింగ్ అధికారులు చెక్ చేసే విధంగా చూడాలని అన్నారు. ప్రతి అభ్యర్థికి వ్యయ వివరాలు అందించాలని నోటీసులు జారీ చేయాల న్నారు. ప్రతి మండలానికి బ్యాలెట్ బాక్సులు చేరు కోవాలని అన్నారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాలకు బ్యాలెట్ బాక్సుల తరలింపు ప్రారంభిం చాలని అన్నారు. 21 కంటే ఎక్కువ అభ్యర్థులు గ్రామానికి లేదా వార్డుకు దరఖాస్తు చేసుకున్న సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 6న మండలస్థాయిలో పి.ఓ,ఏ.పి.ఓలకు శిక్షణ నిర్వహి ంచి,అక్కడే పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఓ.పి.ఓ లు డిసెంబర్ 6న మండల స్థాయిలో శిక్షణ వేదిక వద్దకు వచ్చి పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగిం చుకునేలా అవగాహన కల్పించాలని కౌంటింగ్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద మంచి లైటింగ్ ఉండాలని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి. వీర బుచ్చయ్య, జిల్లా పరిషత్ సీఈవో నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని,జిల్లా సహకార అధికారి శ్రీమాల, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్త లేబర్ కోడ్ల వల్ల ఉన్న హక్కులు కోల్పోతున్న కార్మిక వర్గం

- బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్ టి యురాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

కామారెడ్డి, డిసెంబర్ 2, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

భారత రాజ్యాంగం ద్వారా బహుజన శ్రామిక వర్గానికి సంక్రమించిన చట్టబద్ధమైన హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ ల ద్వారా కాలం రాసిందని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బి ఎల్ టి యురాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి జిల్లా కార్యాలయం లో జరిగిన నిజామాబాద్, నిర్మల్ మంచిర్యాల జిల్లాల ముఖ్య నాయకుల సమావేశంలో దండి వెంకట్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి బి ఎల్ టి యు నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా



రాష్ట్ర బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, బిఎల్ టీయూరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ది రాములు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ పొందుపర్చినలతో పాటు 29 కార్మిక రక్షణ చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి ఆధిపత్య దోపిడి కార్పోరేట్ కంపెనీల రక్షణ కవచంగా, బహుజన కార్మిక వర్గ శ్రమ దోపిడికి లైసెన్స్ ఇచ్చింది విమర్శించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బహుజన కార్మిక వర్గం ఉద్యమిం చాలని పిలుపునిచ్చారు. బీడీ కార్మికులకు ఎలాంటి షరతులు లేకుండా4016/-ల జీవన భృతి ఇవ్వాలని, మహా లక్ష్మి పేరు తో మహిళల కు 2500/-పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు సబ్బని లత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. అరుణ, తెలంగాణ బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి,జగదిష్,రాష్ట్ర,సహాయ కార్యదర్శు చాట్ల పోశవ్వ, జిల్లా నాయకులు, పోశెట్టి,మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు జి.గంగా శంకర్, ప్రధాన కార్యదర్శి మక్కల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు నవీన్, ఆర్మూర్ డివిజన్ నాయకులు రాజేశ్వర్, శ్రీనివాస్, బోధన్ డివిజన్ నాయకులు టి. సంజయ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చెతన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.